తెలుగు దిన పత్రిక
http://aksharagalam.com
# అక్షరగళం
నిజం..నిర్భయంగా
హైదరాబాద్ | బుధవారం | 07-01-2025 | సంపుటి-03 | సంచిక-213 | పేజీలు - 08 | వెల:3/–

## 10 నుంచి 16 వరకు సంక్రాంతి సెలవులు

### తెలంగాణ ప్రభుత్వం ప్రకటన

**అక్షరగళం, హైదరాబాద్,జనవరి6:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంక్రాంతి సెలవులను ప్రకటించింది. జనవరి 10వ తేదీ నుంచి 16వ తేదీ వరకు అన్ని పాఠశాలలకు సంక్రాంతి సెలవులు ఇస్తున్నట్లు ప్రభుత్వం అధికారికంగా వెల్లడిరచింది. ఈ సెలవులు ప్రభుత్వ, ప్రైవేటు, వాణిజ్య పాఠశాలలకు వర్తిస్తాయని పేర్కొంది. జనవరి 16వ తేదీన కనుమ రోజును పురస్కరించుకుని ఐచ్ఛిక సెలవు కూడా తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. కనుమ రోజున రైతులు తమ పండుగను ప్రత్యేకంగా చేసుకుంటారు. కనుమ రోజున ఉత్సవాలు, పండుగ సంబరాలు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. జనవరి 17వ తేదీ నుంచి అన్ని పాఠశాలలు తిరిగి ప్రారంభమవుతాయని స్పష్టం చేసింది. ప్రభుత్వం సెలవులు ప్రకటించడంతో విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. హాస్టళ్లలో ఉండే విద్యార్థులను తమ ఇళ్లకు తీసుకురావడానికి తల్లిదండ్రులు ప్లాన్ చేసుకుంటున్నారు.

## కాలుష్య రహిత నగరంగా హైదరాబాద్

### మన పిల్లలకు మంచి భవిష్యత్ కోసం తపన



నగరంలోపల ఉన్న పరిశ్రమలను అవతలికి తరలింపు
నగరంలో పిల్చే గాలి స్వచ్ఛంగా ఉండాలన్నదే లక్ష్యం
పారిశ్రామిక ప్రాంతాలను నివాస యోగ్యంగా మారుస్తాం
హిల్‌ట్‌పాలసీపై ప్రకటన చేస్తూ.. మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి

**అక్షరగళం, హైదరాబాద్,జనవరి6:**

రేపటి తరాల భవిష్యత్ కోసం హిల్‌ట్‌పాలసీని తీసుకొస్తున్నామని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. హిల్‌ట్‌పాలసీపై చర్చ సందర్భంగా అసెంబ్లీలో ఆయన మాట్లాడారు. 'హిల్‌ట్‌పాలసీని సాదాసీదా భూమార్పిడిగా చూస్తున్నారు. దీనిపై సద్విమర్శలు చేస్తే స్వీకరిస్తాం. హిల్ట్ పాలసీ ద్వారా పారిశ్రామిక ప్రాంతం.. నివాస ప్రాంతంగా మారుతుంది. ఓఆర్‌ఆర్ లోపలి ప్రాంతాల్లో కాలుష్యం లేకుండా చేసేందుకు సీఎం యత్నిస్తున్నారు. నగరంలోని పరిశ్రమలను ఓఆర్‌ఆర్ అవతలివైపునకు తరలిస్తాం అని అన్నారు. ఈ పాలసీ మేము కొత్తగా చేస్తున్నది కాదు. దీనికోసం విస్తృతంగా చర్చలు జరిగాయి. వనరులు సమకూర్చుకునేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుంది. హిల్ట్ పాలసీ గురించి తెలియకుండా ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారు. పారిశ్రామికవేత్తల భూములను.. ప్రభుత్వ భూములని ప్రచారం చేస్తున్నారు. జీవో ఎంఎస్ 19కు సంబంధించి లీజు భూములపై ప్రభుత్వానికి సర్వాధికారులు ఉంటాయని గత ప్రభుత్వం జీవో తెచ్చింది. స్వచ్ఛందంగా ముందుకు వస్తే భూములు కన్వర్ట్ చేస్తాం. నగరవాసులను కాలుష్యం నుంచి రక్షించాలన్నదే మా లక్ష్యం అన్నారు. మా ప్రభుత్వం మిగతా 2లో

### 2047 నాటికల్లా 3 ట్రిలియన్ డాలర్ల లక్ష్యం

**అందుకు అనుగుణంగా పెట్టుబడులకు ప్రోత్సాహం**
**మండలిలో మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి**

**అక్షరగళం, హైదరాబాద్,జనవరి6:**

తెలంగాణ ఆర్థిక వ్యవస్థను 2047 నాటికల్లా 3 ట్రిలియన్ డాలర్లకు తీసుకెళ్లాలనే దృఢమైన సంకల్పంతో ముందుకు సాగుతున్నామని ఐటీ మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. అందుకు అనుగుణంగానే పెట్టుబడులను ప్రోత్సహిస్తున్నామని మిగతా 2లో

## కాలుష్య నివారణకు ఇవి పాలసీ అమలు

ఎలక్ట్రిక్ వాహనాలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు
ఈవి వాహనాల ఛార్జింగ్ స్టేషన్ల పెంపునకు చర్యలు
అసెంబ్లీలో మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

**అక్షరగళం,హైదరాబాద్,జనవరి6:**



ఈవి వాహనాల బ్యాటరీల సామర్థ్యం పెంపునకు కంపెనీలు చర్యలు చేపట్టాయని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈవి పాలసీ కింద తయారీదారులు, డీలర్లతో భేటీ ఏర్పాటు చేశామని అన్నారు. ఈవి వాహనాల ఛార్జింగ్ స్టేషన్ల సంఖ్య పెంపునకు చర్యలు ఉంటాయన్నారు. మంగళవారం శాసనసభలో పొన్నం మాట్లాడుతూ.. ఈవీ వాహనాల రాయితీ అమలుతో రూ.900 కోట్ల పన్ను నష్టం అని.. ఉద్యోగులు ఈవి వాహనాలు కొనుగోలు చేస్తే 20 శాతం తగ్గింపు ఉంటుందని పొన్నం తెలియజేశారు. ఉద్యోగులకు మిగతా 2లో

## సోయా కొనుగోళ్లపై ఆందోళన

బిఆర్‌ఎస్ పిలుపుతో జిల్లా బంద్ 02
స్వచ్ఛందంగా వాణిజ్య సంస్థల మద్దతు
మాజీ ఎమ్మెల్యే జోగు రామన్న అరెస్ట్



02

### హైదరాబాద్‌లో ఈగిల్ టీమ్ దాడులు

10 కిలోల గంజాయిని స్వాధీనం



02

### ఆస్పత్రిలో చేరిన సోనియా గాంధీ

శ్వాసకోస సంబంధ సమస్యలతో చేరిక



02

### ఎసిబికి చిక్కిన మరో లంచావతారం

50 వేల లంచం తీసుకుంటూ పట్టుబడ్డ తాసిల్దార్







## సంక్రాంతి రద్దీకి ప్రత్యేక బస్సులు

**అక్షరగళం, హైదరాబాద్,జనవరి6:**

సంక్రాంతి పండుగకు సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా ఏపీ, తెలంగాణ జిల్లాలకు ఆర్టీసీ బస్సులు నడుపుతుందని రంగారెడ్డి రీజియన్ మేనేజర్ శ్రీలత తెలిపారు. ప్రయాణికులు ఇబ్బంది పడకుండా ప్రత్యేక బస్సులను నడుపుతామని అన్నారు. ఈ మేరకు స్పెషల్ ఆపరేషన్స్‌పై మహాత్మాగాంధీ బస్టాండ్‌లో పోలీస్, ట్రాఫిక్ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. బస్సులపై వారికి సూచనలు చేశారు. ఈ సందర్భంగా శ్రీలత మాట్లాడుతూ రాయలసీమ వైపు వెళ్లే బస్సులు ఆరాంఘర్.. ఉత్తర తెలంగాణకు జేబీఎస్.. విజయవాడ, నల్లగొండ, ఖమ్మం ప్రాంతాలకు ఎల్‌బీనగర్ నగర్ నుంచి ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు చెప్పారు.

## కేసీఆర్ చెప్పు ధూళికి కూడా సరితూగని రేవంత్

తెలంగాణ తెచ్చిన మొనగాడు కెసిఆర్
రేవంత్ మాత్రం రియల్ బ్రోకర్
సర్పంచ్‌లతో ఆత్మీయ సమ్మేళనంలో కేటీఆర్





**అక్షరగళం, జనగామ,జనవరి6:**

సీఎం రేవంత్‌రెడ్డి బీఆర్‌ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ చెప్పు ధూళికి కూడా సరితూగడని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. మంగళవారం జనగామలో బీఆర్‌ఎస్ తరపున గెలిచిన సర్పంచ్‌లతో ఆత్మీయ సమ్మేళనంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన .. సీఎం రేవంత్‌రెడ్డిపైన, కాంగ్రెస్ ప్రభుత్వంపైన విమర్శల వర్షం గుప్పించారు. తెలంగాణ తెచ్చిన మొనగాడు కేసీఆర్ అని, అందుకే ఆయన తన తండ్రి అని గర్వంగా చెప్పుకుంటానని కేటీఆర్ అన్నారు. అలాంటి మొనగాడిని సవాలు చేస్తున్న రేవంత్ రెడ్డి అనేటోడు ఆయన చెప్పు ధూళికి కూడా సరిపోడని వ్యాఖ్యానించారు. కేసీఆర్ ఒక్క ప్రెస్ మీట్ పెడితేనే రేవంత్ రెడ్డి ఆగమాగం అయితున్నడని, ఆయన అసెంబ్లీకి మిగతా 2లో

## టిక్కెట్ ధరలు పెంచుకునే అవకాశం ఇవ్వండి

హైకోర్టును ఆశ్రయించిన చిత్ర నిర్మాతలు



**అక్షరగళం, హైదరాబాద్,జనవరి6:**

సంక్రాంతి కానుకగా ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నాయి పలు తెలుగు చిత్రాలు. ముఖ్యంగా అగ్ర కథానాయకుడు ప్రభాస్ 'ది రాజాసాబ్', చిరంజీవి 'మన శంకరవరప్రసాద్‌గారు' చిత్రాలు వరుసగా ఒకదాని తర్వాత ఒకటి విడుదల కానున్నాయి. భారీ బ్జడెట్‌తో రూపొందిన ఈ చిత్రాల టికెట్ ధరలు పెంచుకునేందుకు అవకాశం కల్పించాలంటూ ఇప్పటికే తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలను కోరాయి. ఈ క్రమంలో రెండు చిత్రాల నిర్మాతలు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. టికెట్ ధరల పెంపు, ప్రత్యేక షోల అనుమతి కోసం అప్పీలు దాఖలు చేశారు. టికెట్ ధరలు పెంచకుండా గతంలో సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులను మిగతా 2లో

## ఎరువుల గోదాం ఆకస్మిక తనిఖీ

**మిర్యాలగూడ,జనవరి6:** జిల్లా ఎరువుల స్టాక్ పాయింట్‌గా ఉన్న మిర్యాలగూడ మండలంలోని ఎరువుల గోదాములను మంగళవారం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎరువుల పంపిణీ సక్రమంగా జరిగేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని వ్యవసాయ శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ ఆదేశించారు. అనంతరం గోదాముల్లోని నిల్వలను పరిశీలించారు. రైతులు యాప్‌లో బుక్ చేసుకున్న విధంగా వారికి సంబంధిత దుకాణాల్లో ఎరువులు అందించేలా పంపిణీ చేయాలన్నారు. ఆయన వెంట సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## తీవ్రం అవుతున్న పిచ్చికుక్కల బెడద

### భైంసాలో ఒక్కరోజే 50 మందిపై దాడి

**అక్షరగళం, నిర్మల్,జనవరి6:**

కుక్కల స్వైర విహారంతో జనం బెంబేలెత్తి పోతున్నారు. అవి దాడి చేసినప్పుడు హడావిడి చేస్తున్న అధికారులు తరవాత మరిచి పోతున్నారు. గ్రామం నుంచి పట్టణం వరకు కుక్కల బెడద తీవ్రం అవుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. తాజా నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలో ఓ పిచ్చి కుక్క బీభత్సం సృష్టించింది. సోమవారం ఒక్కరోజే 50మందిపై దాడిచేసి గాయపరిచింది. ఈ పిచ్చికుక్క దాడిలో నలుగురు చిన్నారులు, 20 మంది మహిళలు, 26 మంది పురుషులు తీవ్రంగా గాయపడ్డారు. బాధితులను వెంటనే ప్రభుత్వ మిగతా 2లో

## ర్యాంకులే చదువులకు కొలమానం కాదు

పిల్లలపై ఒత్తిడి చేస్తే దుష్ప్రభావం
విద్యార్థి ఆత్మహత్యనేపథ్యంలో పోలీసుల సూచన



**అక్షరగళం, హైదరాబాద్,జనవరి6:**

ఇటీవల బడికి వెళ్లేందుకు సిద్ధం కావాలని తల్లిదండ్రులు చెప్పడంతో అందుకు ఇష్టంలేని బాలుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ లిమిట్స్ లో జరిగింది. అయితే తల్లిదండ్రులు పిల్లపై ఒత్తిడి పెంచరాదని సైబరాబాద్ పోలీసులు సూచించారు. ఇది తీవ్ర ప్రభావంచూపుతుందన్నారు. చదువుల ఒత్తిడితో ఇక జీవితంలో ఏమీ లేదననే రీతిలో విద్యార్థులు తమకు తాముగా మరణ శాసనం రాసుకుంటున్నారు. జీవితంలో పరీక్షలు అనేవి ఒక భాగం మాత్రమే అని.. పరీక్షలే జీవితం కాదు. కేవలం చదువే జీవితం కాదు. చదువు లేకున్నా విషయజ్ఞానాన్ని, హార్డ్ వర్క్, ప్యాషన్ ను నమ్మి ఎంతో మంది జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించారు. నిరుపేద కుటుంబంలో పుట్టి.. చెప్పులు కుడుతూ వీధి దీపాల కింద చదివి అబ్రహం లింకన్ మిగతా 2లో

# చెరువులు నింపిందీ లేదు, చేపలు పెంచిందీ లేదు



రాష్ట్రంలోని సుమారు ఆరు లక్షల మత్స్యకార కుటుంబాలు గత రెండేండ్లుగా ఒడ్డుకుపడ్డ చేపల వలె గిలగిలా కొట్టుకుంటున్నాయి. తెలంగాణ తొలి ప్రభుత్వం మత్స్యకారుల కుటుంబాలలో వెలుగులు నింపేందుకు అమలుపరిచిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను తలచుకుంటూ ప్రస్తుతం ఎదుర్కొంటున్న గడ్డుపరిస్థితుల నుంచి గట్టెక్కే మార్గాలు కనిపించక వారు తల్లడిల్లిపోతున్నారు.గత రెండేండ్లుగా తాము అనుభవిస్తున్న దుర్భర పరిస్థితులను ఎవరికి చెప్పుకోవాలో తెలియక గతాన్ని తలచుకుంటూ లోలోపల కుమిలిపోతున్నారు.

రెండేండ్ల కిందట రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ సర్కార్ ఉచిత చేప పిల్లల పంపిణీ పథకాన్ని నీరుగార్చింది. సీజన్ ముగిసి ఇప్పటికే ఆరు నెలలైనా ఈ ఏడాది కూడా చెరువుల్లో చేప పిల్లలను వదలలేదు. దీంతో వచ్చే ఏడాది కూడా తమ జీవితాలు అంధకారంలో మగ్గాల్సిందేనా? అంటూ మత్స్యకార కుటుంబాలు భయాందోళనకు గురవుతున్నాయి. తిరోగమనంలో తెలంగాణ మత్స్యరంగం: గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2016 నుంచి వరుసగా ఎనిమిదేండ్ల పాటు రూ.వందల కోట్లు ఖర్చుచేసి అమలుచేసిన ఉచిత చేపపిల్లల పంపిణీ కార్యక్రమం రాష్ట్రంలోని మత్స్యకారులకు భవిష్యత్తుపై భరోసా కల్పించింది. మిషన్ కాకతీయ పథకం ద్వారా చెరువుల్లో పూడిక తీయడంతో నీటి నిల్వ సామర్థ్యం పెరిగి చేపల ఉత్పత్తులు రెట్టింపయ్యాయి. కాళేశ్వరంలో భాగంగా గోదావరిపై నిర్మించిన ఆనకట్టలు, వాటికి అనుబంధంగా నిర్మించిన జలాశయాలు, వాటికి అనుసంధానంగా తవ్విన ప్రధాన, ఉపకాలువల ద్వారా చెరువులను నింపడంతో వేసవికాలంలోనూ చెరువులన్నీ జలకళతో కళకళలాడాయి. ఆ చెరువుల్లో చేపల ఉత్పత్తి గణనీయంగా పెరగడంతో మత్స్యకారుల ఆదాయం కూడా పెరిగింది.సుమారు రూ.వెయ్యికోట్ల నిధులతో మత్స్యకారుల సంక్షేమం కోసం బీఆర్ఎస్అమలుపరిచిన 'సమీకృత మత్స్యఅభివృద్ధి పథకం', వరుసగా రెండు పర్యాయాలు అమలుచేసిన ప్రత్యేక సభ్యత్వ నమోదు, కొత్తగా మత్స్యసహకార సంఘాల ఏర్పాటు ఫలితంగా ఫిషరీస్ సొసైటీల సంఖ్యతో పాటుగా, మత్స్య సహకార సంఘాల్లో సభ్యుల సంఖ్య కూడా రెట్టింపైంది. ఉమ్మడి ఏపీలో సొసైటీ సభ్యత్వాన్ని వదులుకునే మార్గాలను మత్స్యకారులు వెతికేవారు. కానీ, తెలంగాణ ఏర్పడ్డాక తమ కుటుంబ సభ్యులకు మత్స్యసహకార సంఘాల్లో సభ్యత్వం దక్కించుకోవడం ఒక సామాజిక గౌరవంగా భావించే పరిస్థితులు నెలకొన్నాయి. పంచాయతీరాజ్ శాఖకు చెందిన గ్రామీణ చెరువులను మత్స్యశాఖ అధీనంలోకి తీసుకురావడంతో చేపల పెంపకంలో గతంలో మత్స్యసహకార సంఘాలు ఎదుర్కొన్న చేదు అనుభవాలు కనుమరుగయ్యాయి. తెలంగాణ ఏర్పడే నాటికి రెండున్నర లక్షలుగా ఉన్న మత్స్యసహకార సభ్యుల సంఖ్య పదేండ్లలో నాలుగున్నర లక్షలకు పెరిగింది. మత్స్య సహకార సంఘాల సంఖ్య మూడున్నర వేల నుంచి ఆరున్నర వేలకు చేరుకున్నది. మత్స్యకారుల వార్షిక సగటు ఆదాయం కూడా తొలి ప్రభుత్వ పదేండ్ల పాలనలో దాదాపుగా రెట్టింపైంది. మొత్తంగా మత్స్యకారుల కుటుంబాలు భవిష్యత్తుపై భరోసా పొందే స్థాయికి చేరుకున్నాయి. కానీ, గత రెండేండ్ల కాంగ్రెస్ పాలనలో వారి జీవితాలు మళ్లీ తలకిందులయ్యాయి. ఏమి మారెను, ఏమి మారెనురా?: కాంగ్రెస్ ప్రభుత్వ పాలనా అసమర్థతను అంచనా వేయడానికి తెలంగాణ మత్స్యరంగాన్ని పరిశీలిస్తే సరిపోతుంది. ఈ రెండేండ్లలో ఇద్దరు మత్స్యశాఖ కమిషనర్లను మార్చడం మినహా కొత్తగా చేసిందేమీ లేదు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో పొందుపరిచిన 'మత్స్య అభివృద్ధి సంస్థ' (ఫిషరీస్ కార్పొరేషన్) ఏర్పాటు అంశం బుట్టదాఖలైంది. 'మత్స్య సహకార సంఘాల సమాఖ్య'కు ఎన్నికలు నిర్వహించి, రాష్ట్రస్థాయిలో పాలక మండలిని నియమించాలనే హైకోర్టు ఆదేశాలను సైతం ప్రభుత్వం ఖాతరు చేయడం లేదు. గతంలో సరఫరా చేసిన చేప పిల్లలకే ఇంతవరకూ బకాయిలు చెల్లించకపోవడంతో ఈసారి చేపపిల్లలను సరఫరా చేసేందుకు కాంట్రాక్టర్లు ముందుకురావడం లేదు. అధికార వర్గాలకు కమీషన్లను భారీ మొత్తంలో అందుకునేందుకు ఆస్కారమున్న ఆంధ్ర రొయ్యపిల్లల పంపిణీ మాత్రం ఎలాంటి ఆటంకాలు లేకుండా జరుగుతున్నది. రాష్ట్రంలో కొత్త సొసైటీల ఏర్పాటు, కొత్తగా సభ్యత్వాల నమోదుపై అధికారులు కనీసం స్పందించడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గత ప్రభుత్వంలో ప్రారంభించిన 'మత్స్య మార్కెటింగ్ సొసైటీ'ల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ముదిరాజులు కూడా పూర్తిస్థాయి మత్స్యకారులేనని రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం అనేక పద్ధతుల్లో, అనేక సందర్భాలలో తేల్చిచెప్పినప్పటికీ కొన్ని జిల్లాలలో ఆ సామాజిక వర్గం వారికి మత్స్యసహకార సొసైటీలలో సభ్యత్వాన్ని కల్పించే విషయంలో మత్స్యశాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారు. తారుమారు లెక్కలు, తలకిందుల నివేదికలు: తెలంగాణ ఆవిర్భావం నాటికి, 2014లో 2.46 లక్షల టన్నులుగా నమోదైన తెలంగాణ వార్షిక చేపల ఉత్పత్తి 202324 సంవత్సరానికి 4.53 లక్షల టన్నులకు చేరుకున్నది. అంటే, దాదాపు రెట్టింపైంది. కానీ, కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 202425, 202526ల కాలంలో తెలంగాణలో చేపల ఉత్పత్తి గణనీయంగా పడిపోయింది. కానీ, అధికారులు మాత్రం 202425లో సుమారు 4 లక్షల టన్నుల చేపల ఉత్పత్తి నమోదైనట్టు తప్పుడు లెక్కలు తయారుచేశారు. 2016లో ప్రారంభించిన 'ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమం'లో భాగంగా అత్యధికంగా సుమారు 68 కోట్ల చేప పిల్లలను పంపిణీ చేసిన సందర్భాలు కూడా రాష్ట్రంలో నమోదయ్యాయి. కానీ గత ఏడాది (2024 25) ఈ ప్రభుత్వం కనీసం సగం కూడా పంపిణీ చేయలేదు. ఈ సంవత్సరం (2025 26) రూ.122 కోట్లతో 24 వేల చెరువుల్లో కనీసం 83 కోట్ల చేప పిల్లలను, రూ.24 కోట్ల వ్యయంతో 10 కోట్ల రొయ్య పిల్లలను వదలాలని లక్ష్యం పెట్టుకున్నారు. కానీ, సీజన్ పూర్తయినప్పటికీ ఇంతవరకూ ఇందులో సగం కూడా పంపిణీ చేయలేకపోయారు. ఫలితంగా రాష్ట్రంలోని మత్స్యకార కుటుంబాలు తమ ఆదాయ వనరులను కోల్పోనున్నాయి. మత్స్యకారులపై కక్షగట్టిన కాంగ్రెస్: గత రెండేండ్లుగా రాష్ట్రంలో వర్షపాతం సాధారణం కంటే ఎక్కువగానే నమోదవుతున్నది. అయినా రాష్ట్రంలోని చెరువులు ఎండిపోయి కనిపిస్తున్నాయి. ఇదిలా ఉంటే ఈ రెండేండ్లలో రాష్ట్ర ప్రభుత్వం కనీసం ఒక్క నీటిపారుదల ప్రాజెక్టు గాని; వాగులు, ఉప నదుల మీద చెక్‌డ్యాం గాని నిర్మించిన దాఖలాల్లేవు. పైగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం ముందుచూపుతో, వ్యయప్రయాసలకోర్చి నిర్మించిన చెక్‌డ్యాంలను కుట్రపూరితంగా పేల్చివేస్తున్న సంఘటనలను మనం పదే పదే చూస్తున్నాం. మేడిగడ్డ వద్ద కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో జరిగిన సంఘటన ఫలితంగా గోదావరిపై గత ప్రభుత్వం నిర్మించిన బ్యారేజీలన్ని వట్టిపోవడంతో వేల మంది మత్స్యకారులు జీవనాధారాలను కోల్పోయారు. అనేక హామీలతో తెలంగాణ సమాజాన్ని నమ్మించి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. అన్ని వర్గాలలాగానే తమ సంక్షేమం కోసం సరికొత్త పథకాలను అమలుపరుస్తారని ఎదురుచూసిన మత్స్యకారుల ఆశలు ఆవిరయ్యాయి. ఈ పరిణామాలన్నింటినీ గమనిస్తే రాష్ట్రంలోని

# లక్ష్యం ఒకటి అస్త్రం మరోకటి!



కొత్త సంవత్సరం కొత్త ఆశలను మోసుకొస్తుందని అందరమూ అమాయకంగా నమ్ముతాం. కొత్త ఆశల సంగతేమో గానీ పాత ఆశలను తుంచేసే రీతిలో దాని గమనం మొదలైంది. పాలకులు నియంతలైనా, అప్రజాస్వామికులైనా వారిని మార్చివేసే హక్కును ఆ దేశాల ప్రజలకే వదిలివేయాలన్నది ఆధునిక రాజకీయాల్లో మౌలికసూత్రం. దీనికి గండికొడుతూ వెనెజువెలాపై అమెరికా దాడిచేసింది. అధ్యక్షుడు నికోలస్ మదురోను, ఆయన భార్యనూ అరెస్టుచేసి అమెరికాకు తరలించింది. మాదకద్రవ్యాల రవాణాలో మదురోకు కీలకపాత్ర ఉందని ఆరోపించి, ఆ మేరకు ఎప్పుడో కోర్టు ఉత్తర్వులు పొంది అంతా సజావుగా, చట్టబద్ధంగా చేశామని అమెరికా సమర్థించుకోవటంలో ఆశ్చర్యమేమీ లేదు. తన భద్రతకు ప్రమాదంగా పరిణమించాయని ఆరోపిస్తూ ఇష్టంలేని ప్రభుత్వాలను కూలదోయటం అమెరికాకు ఇది తుదీ కాదు.. మొదలూ కాదు.

భారీ జనవిధ్వంసక ఆయుధాలను దాస్తోందన్న ఆరోపణలతో ఇరాక్‌పై దాడిచేసి సద్దాంహుసేన్ ప్రభుత్వాన్ని అమెరికా కూల్చివేసింది. దీంతో మధ్యప్రాచ్యం అగ్నిగుండమైంది. జనవిధ్వంసక ఆయుధాలు ఇరాక్‌లో లేనేలేవని అంతర్జాతీయ అణుఇంధన సంస్థ నిపుణులు తేల్చిచెప్పినా తాననుకున్న విధంగా సైన్యాలను నడిపించి కీలుబొమ్మ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసింది. నిజానికి అమెరికా రెండో దాడి నాటికే (2003) ఇరాక్ అన్నివిధాలుగా బలహీనమైపోయింది. అమెరికా, యూరోపు దేశాలు విధించిన ఆంక్షలతో, యుద్ధనష్టాలతో అప్పటికే సంక్షోభంలో కూరుకుపోయింది. సాధారణ మందులు సైతం అందక లక్షలాది పసిపిల్లలు ప్రాణాలను కోల్పోయారు. అమెరికా నేతృత్వంలో ఆరంభమైన మొదటి గల్ఫ్ యుద్ధంతోనే (1990-91) ఇరాక్ నవనాడులూ కుంగిపోయాయి. ఏమీ చేయలేని దుస్థితిలో ఇరాక్ ఉందని తెలిసినా ఐక్యరాజ్యసమితి భద్రతామండలి ఆమోదం లభించకపోయినా అనుకున్నది చేసేశారు. అంతే.. అక్కడ కనీవినీ ఎరగని విధ్వంసం జరిగింది. అందులోంచి నుంచి ఐఎస్ఐఎస్ లాంటి ఇస్లామిక్ తీవ్రవాద సంస్థలు పుట్టుకొచ్చి దేశదేశాల్లో సమస్యలను సృష్టించాయి. అఫ్గానిస్థాన్‌లోకి ప్రవేశించిన (1979) సోవియట్ సైన్యాలను ఎదిరించటానికి.. ఇస్లాం ప్రమాదంలో పడిందంటూ ముజాహిదీ బృందాలను తయారుచేసి వెన్నుదన్నులు అందించటంతో మతతత్వ తీవ్రవాద భావజాలం 1980ల చివరినాటికే విపరీతంగా శక్తిని పుంజుకుంది. ఆ విపరిణామంలో అమెరికా నిర్వహించిన పాత్ర గురించి ఇప్పుడెవరికీ సందేహాల్లేవు. దానిపై వందలవేల విశ్లేషణలూ వచ్చాయి.

2003 నాటి ఇరాక్‌లాగే ఇప్పటి వెనెజువెలా పరిస్థితి ఉంది. ఆర్థికంగా దిగజారిపోయింది. భద్రతాపరంగా ఎవరికీ ముప్పుకలిగించే పరిస్థితిలోనూ లేదు. మాదకద్రవ్యాల రవాణాకు ఉపయోగపడే మార్గాలకు వెనెజువెలా ఉపయోగపడుతున్నా వాటి ఉత్పత్తికి ఇప్పటికీ అది కేంద్రం కాదు. కొలంబియా నుంచి ఇతరచోట్లకు మాదకద్రవ్యాలను చేరవేయటానికి వెనెజువెలా పనికివస్తోంది. అందులో ఎలాంటి సందేహం లేదు. ఇందులో ప్రభుత్వాధినేత పాత్ర ఎంతో ఇదమిత్థంగా చెప్పలేం. కొందరు అధికారుల పాత్ర కచ్చితంగానే ఉండొచ్చు. కానీ నచ్చని ప్రభుత్వాలను మార్చటానికి దేశాధినేతలను దోషులుగా ముద్రవేయటం అమెరికా వ్యూహాల్లో ఎప్పుడూ కీలకంగానే ఉంటుంది. ఆర్థికవ్యవస్థలు అధోగతికి వెళుతున్నప్పుడు కొన్నిచోట్ల నిషేధిత మత్తుపదార్థాల వ్యాపారాలు విజృంభిస్తాయి. అఫ్గానిస్థాన్‌లో అదే జరిగింది. 1979 నుంచి ఇప్పటివరకూ అక్కడ ఏదో విధంగా రాజకీయ సంక్షోభం కొనసాగుతూనే ఉంది. ఆర్థిక వ్యవస్థ తీవ్ర ఒడుదుడుకుల్లోనే నడుస్తోంది. ముజాహిద్ బృందాలకు నిధులను సమకూర్చటానికి మత్తుపదార్థాల వ్యాపార-రవాణాకు సీఐఏ అండదండలను అందించిందని అమెరికా జర్నలిస్టులే పరిశోధనాత్మక వ్యాసాలు రాశారు. ఒకనాటితో పోల్చితే ఆర్థికాభివృద్ధి పరంగా వెనుకపట్టుపట్టిన పంజాబులోనూ మత్తుపదార్థాల సమస్య తీవ్రంగానే ఉంది. దిగజారిన వెనెజువెలా ఆర్థిక పరిస్థితికి కారణమెవరని ప్రశ్నించుకుంటే వేలును ఒక్కవైపుగానే చూపించలేం.

చమురు నిల్వలు పుష్కలంగా ఉన్న దేశం ఆర్థికంగా పతనం అంచున ఉండటం విచిత్రంగానే అనిపించినా వెనెజువెలా విషయంలో అది కఠోర వాస్తవం. 1999లో హ్యూగో రాఫెల్ చావెజ్ అధికారంలోకి రావటం వెనెజువెలాలోనే కాదు దక్షిణ అమెరికా దేశాల చరిత్రలోనే మేలుమలుపుగా పరిగణించే వ్యాఖ్యానాలు చాలా వచ్చాయి. 1990ల్లో ఊపందుకున్న సరళీకృత ఆర్థిక విధానాలను వ్యతిరేకించే వారందరికీ చావెజ్ ఆశాకిరణంలా కనపడ్డారు. వెనెజువెలాతో పాటు బ్రెజిల్, అర్జెంటీనా, బొలివియా, చిలీల్లో (2002- 2006) సరళీకృత విధానాలను వ్యతిరేకించే, సంక్షేమ కార్యక్రమాలకు ఎక్కువ నిధులను ఖర్చుపెట్టాలని కోరుకునే నాయకులు అధికారంలోకి వచ్చారు. వాగ్దానాల ప్రకారం కొన్ని సంక్షేమ పథకాలను అమలుచేసినా కావాల్సిన స్థాయిలో ప్రభుత్వ ఆదాయాలను పెంచుకోలేకపోయారు. తీవ్రంగా నిధులకొరతను ఎదుర్కోవాల్సి వచ్చింది. వెనెజువెలా పరిస్థితి ఘోరంగా దిగజారింది. చమురు అమ్మకాలపైనే ప్రధానంగా ఆధారపడుతూ ఇతర రంగాలను నిర్లక్ష్యం చేయటంతో వ్యవస్థ పూర్తిగా గాడితప్పింది. చమురుధరలు తగ్గిపోయినప్పుడు ఏమీచేయలేని దుస్థితిలో పడిపోయింది. దీనికి తోడు అమెరికాతో పాటు ఇతరదేశాలు విధించిన ఆర్థిక ఆంక్షలతో కనీవినీ ఎరగని సంక్షోభంలో కూరుకుపోయింది. 2014లో 482-500 బిలియన్ డాలర్ల విలువ ఉన్న జీడీపీ 2025 వచ్చేసరికి 100-115 బిలియన్ డాలర్లకు పడిపోయింది. రుణాలు-జీడీపీ నిష్పత్తి 160 శాతానికి పెరిగింది. అంటే ఆదాయం వంద రూపాయలు ఉంటే రుణం 160 రూపాయలకు చేరింది. చమురు ఆదాయం బాగున్న కాలంలో (2000-2014) మొత్తం ప్రభుత్వ ఖర్చులో 45 శాతం నుంచి 65 శాతం వరకూ సంక్షేమ కార్యక్రమాలకు వెచ్చించారు. పెద్ద మొత్తం ఇలా ఖర్చుపెట్టటం వల్ల ఉత్పత్తి రంగాలకు నిధులను సమకూర్చలేకపోయారు. చమురుశుద్ధి కర్మాగారాల ఆధునికీకరణకూ, చమురు అన్వేషణలో, వెలికితీతలో కొత్త పద్ధతులనూ అనుసరించలేని అశక్త స్థితికి చేరుకున్నారు. మరోవైపు విదేశీపెట్టుబడులకు ఎప్పటి నుంచో ద్వారాలు మూసివేశారు. 2014 నుంచి క్రమేపీ చమురుధరలు తగ్గిపోవటంతో కరెన్సీని ఇబ్బడిముబ్బడిగా ముద్రించటం మొదలుపెట్టారు. ద్రవ్యోల్బణం విపరీతంగా పెరిగింది.ఆదాయం పడిపోవటంతో తలకుమించిన భారంగా అప్పులు చేయకతప్పలేదు. చెల్లింపుల సామర్థ్యం లేకపోవటంతో అవీ అనుకున్నంతగా దొరకలేదు. ప్రభుత్వ ఆదాయంలో పన్నుల ద్వారా వచ్చేది 15 నుంచి 20 శాతానికి మాత్రమే పరిమితమైంది. బ్రెజిల్ (85-90శాతం), అర్జెంటీనా (80-85శాతం), చిలీ (75-80శాతం), మెక్సికో (65-70శాతం)ల్లో ఇందుకు భిన్నమైన పరిస్థితి నెలకొంది. ఆర్థిక ఆంక్షలు పరిస్థితిని విషమం చేసినా అసలు కారణాలు వెనెజువెలా అవలంబించిన విధానాల్లోనే ఉన్నాయి. చావెజ్ ఆరంభించిన విధానాలను.. మదురో ఏదోవిధంగా కొనసాగించటానికి ప్రయత్నించటమే మనకు కనపడుతుంది. అందుకే సంక్షోభం నుంచి గట్టెక్కలేకపోయారు. ఆదాయాన్ని పెంచే మార్గాలకంటే సంక్షేమ పథకాల పేరుతో పంచిపెట్టటమే ప్రధానమైన చోట జనాకర్షణ రాజకీయాలే కీలకంగా ఉంటాయి. అవి ఉన్నచోట వ్యక్తిపూజ కేంద్రంగా విపరీత ప్రవర్తనతో వ్యవహరించే నాయకులే ఉంటారు. దీర్ఘకాలిక అభివృద్ధికి తోడ్పడే విధానాలకు దూరంగా జరుగుతూనే ఉంటారు. చావెజ్, మదురోలు దీనికి మినహాయింపు కాదు. చావెజ్ హయాంలో సంక్షేమ పథకాలకు ఎక్కువ ఖర్చుపెట్టటం వల్ల ఆదాయ అసమానతలు కొంత తగ్గాయి. కానీ మొత్తంగా ఆర్థిక వ్యవస్థ అన్నిరంగాల్లో ఆరోగ్యకరరంగా అడుగులు వేయలేకపోవటం వల్ల అవి తాత్కాలికమే అయ్యాయి. ప్రస్తుతం అక్కడ 82 శాతం మంది దారిద్ర్యంలో జీవించటమే ఇందుకు నిదర్శనం.

# రాజ్యాధికార' కోరిక, వాస్తవాలు

చర్చలలో, రచనలలో కొన్ని కొన్ని పదాలు ఎన్నిసార్లు దొర్లుతాయన్న దానిపై కొందరు లెక్కలు వేస్తుంటారు. అందువల్ల ఆ విషయం ఎంతగా ఆయా వర్గాల మనస్సులలో ఉందనేది అంచనాకు వస్తుంది. అటువంటి ఒక పదం 'రాజ్యాధికారం'. బహుశా దీనిని మొదటిసారి ప్రయోగంలోకి తెచ్చింది డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అయి ఉంటారు. అదెట్లున్నా ఆయన ఆ విషయమై చాలానే రాశారు. ఆ లక్ష్యసాధనకు ఒక పార్టీ కూడా ప్రారంభించారు. తన జీవితం 1956లోనే ముగియకుండా తగినంత కాలం కొనసాగి ఉంటే పరిస్థితి ఎట్లా ఉండేదోగాని, తర్వాత ఈ 70 ఏండ్లలో పలు ప్రశ్నలు ముందుకువచ్చాయి.

'రాజ్యాధికారం' అనే మాట ఇప్పుడు తరచుగా వినరావటమే గాక విస్తృతం కూడా అయింది. దళితులకు రాజ్యాధికారం, బీసీలకు రాజ్యాధికారం, బడుగులకు రాజ్యాధికారం, బహుజనులకు రాజ్యాధికారం అన్న విధాలుగా. ఈ వర్గాల జనసంఖ్య తెలంగాణలో అధికం గనుక ఇక్కడ కొంత ఎక్కువగా వినవస్తుంది. ఈ వర్గాల పరిస్థితులు, లక్ష్యాల గురించి స్వాతంత్ర్యానికన్న ముందునుంచి, నిజాం రాజ్యకాలం నుంచి మొదలుకొని సుమారు 80 సంవత్సరాలుగా పలువురు రాశారు, కృషిచేశారు, వేర్వేరు విధాలుగా కొన్ని ముందడుగులు కూడా వేశారు. అధికార సాధన లక్ష్యంతో పాటు ఆ వర్గాల సామాజిక సంస్కరణలు, పురోగతి కూడా వారి దృష్టిలో ఉండటం గమనించదగినది.

అయితే, కాలక్రమంలో పరిస్థితులు ఏ విధంగా మారాయన్నది అర్థం చేసుకోవలసిన విషయం. అట్లా మారుతున్న పరిస్థితులలో ఈ వర్గాలకు 'రాజ్యాధికారం' అనేది సాధ్యమా? అయితే ఏ విధంగా? దశాబ్దాలు అయితే గడుస్తుండగా ఆ లక్ష్యం వైపు వారి పురోగతి ఏ విధంగా ఉంది? అనేవి ప్రశ్నలు. ఈ చర్చలోకి వెళ్లే ముందు ఒక విషయం చెప్పాలి. దానిని బట్టి విషయం గురించి, ఈ ప్రశ్నల గురించి కూడా పరిస్థితి కొంత అర్థం కావచ్చు.

కొంతకాలం క్రితం నేను, మరొక జర్నలిస్టు మిత్రుడు కలిసి ఇందుగురించి ఇంటర్వ్యూల సర్వే ఒకటి చేయాలనుకున్నాం. అందుకోసం ఎస్సీ (మాల, మాదిగ కూడా), బీసీ వర్గాలకు చెందిన ప్రముఖులు కొందరిని ఎంపిక చేశాం. ఆ ప్రముఖులలో అప్పటి మంత్రులు, ఇతర రాజకీయ నాయకులు, ప్రొఫెసర్లు, రచయితలు, యాక్టివిస్టులు, మహిళలు ఉన్నారు. వారందరిని ఒక్కొక్కరుగా మాత్రమే కలవాలని, తగినంతసేపు (కొద్ది గంటలైనా) మాట్లాడాలని, అందరికీ ఒకేవిధమైన ప్రశ్నలు వేయాలని, వాటికి సమాధానాలను వినటం తప్ప ఎదురు ప్రశ్నలు, వాదనలు చేయరాదని నిర్ణయించుకున్నాం. మా సర్వే సుమారు మూడు నెలల పాటు సాగింది.



మా ప్రశ్నలు ఈ విధంగా ఉన్నాయి. 1.రాజ్యాధికారం అంటే ఏమిటి?, 2.రాజకీయాధికారం అంటే ఏమిటి?, 3.రెండూ ఒకటేనా, వేర్వేరా?, 4.ఒకటైతే ఏ విధంగా, వేర్వేరు అయితే ఏ విధంగా? 5.ఈ వర్గాలకు ప్రస్తుత పార్టీ వ్యవస్థలలో, ప్రభుత్వాలలో పదవులు లభిస్తే అది రాజకీయాధికారం అవుతుందా, రాజ్యాధికారం కూడానా? 6.రాజ్యాధికారమన్నది వేరైతే దాని సాధనకు ప్రణాళిక, కార్యాచరణ ఏమిటి?, 7.ఆ లక్ష్యాన్ని మాలలు, మాదిగలు, బీసీలు, గిరిజనులు, మైనారిటీలు విడివిడిగా సాధించుకోగలరా? పరస్పర ఐక్యత అవసరమా?, విడివిడిగా అయితే ఏ విధంగా?, ఐక్యతతో అయితే అందుకు ప్రణాళిక ఏమిటి?, ఇంత వరకు కార్యాచరణ ఏమిటి?, 8. రాజకీయాధికారం లేదా రాజ్యాధికారం సాధిస్తే అప్పుడు ఈ వర్గాలకు, తక్కిన సమాజానికి భవిష్యత్తు నిర్మాణం కోసం రాజకీయ, ఆర్థిక, సామాజిక ప్రణాళికలు ఏమిటి? ఏ ప్రాతిపదికపై ఈ వర్గాలను సమీకరిస్తారు?

మా ప్రశ్నలకు సమాధానంగా ఆయా ప్రముఖుల నుంచి లభించిన సమాధానాలు ఈ విధంగా ఉన్నాయి. వాటిని వివరించేందుకు ఎక్కువ వాక్యాలు రాయనవసరం లేదు కూడా. వారిలో ఇద్దరు ముగ్గురికి తప్ప అసలు రాజకీయాధికారం, రాజ్యాధికారం అనేవి వేర్వేరు అన్నది తెలియదు. ఈ వర్గాల వారికి కొన్ని పదవులు లభిస్తే అంతమాత్రాన అది రాజ్యాధికారం కాకున్నా కనీసం రాజకీయాధికారం అయిపోతుందా అనే ప్రశ్నపై కూడా స్పష్టత లేదు. ఇక తక్కిన ప్రశ్నలు వారి మనసులలోకే ఎప్పుడూ వచ్చినట్టు లేవు. ఇద్దరు ముగ్గురి మాటలను బట్టి మాత్రం అర్థమైంది ఏమంటే, తక్కినవన్నీ జరగటం, లక్ష్యసాధనలు వాంఛనీయమే అయినా అవన్నీ ఆచరణ సాధ్యమని వారు భావించటం లేదు. అందువల్ల, నినాదం ఎంత గొప్పగా ఇచ్చినా, ఉన్నత వర్గాలను ఆశ్రయించగా లభించే పదవులతో సంతృప్తి చెందటం వరకే వారి లక్ష్యం. కోరికలకు, లక్ష్యాలకు, నినాదాలకు, అవగాహనలకు, కార్యాచరణకు మధ్యగల వ్యత్యాసాలను దీన్నిబట్టి సూక్ష్మరూపంలో అర్థం చేసుకోవచ్చు.

ఈ వర్గాలు అన్నింటికీ సమష్టిగా కాదు గాని, కొన్నింటికి, రాజ్యాధికారం కాకున్నా రాజకీయాధికారం లభించిన సందర్భాలు మన దేశంలో కొన్ని ఉన్నాయి. ఉదాహరణకు యూపీ, బీహార్, తమిళనాడు వంటివి. అక్కడ కూడా రాజకీయాధికారం ఈ వర్గాలలోని కొన్ని కులాలకు, ఆ కులాలలోనూ బలీయమైన శ్రేణులకు లభించింది. అంతే తప్ప, వనరులు, ఉత్పాదనలు, వాటి నియంత్రణలు, రాజకీయ పాలనతో కూడిన సర్వం సహాధిపత్య రాజ్యాధికారం కాదు. ఆ వర్గాలకు చెందిన అన్ని శ్రేణులకు అంతకన్న కాదు. ఆ నాయకత్వాలకు అటువంటి మౌలిక దృష్టి లేనే లేదు. సమష్టి దృష్టి, సంకల్పం, ఐక్యతలూ లేవు. ఆ విధంగా వారిది తమకు మాత్రమే పరిమితమైన పాక్షికమైన రాజకీయాధికారం అయింది తప్ప రాజ్యాధికారం ఎప్పుడూ కాలేదు. ఈ స్థితి బీసీ పార్టీలకు, బీఎస్పీ వంటి దళిత పార్టీకి కూడా వర్తించింది. ఆ విధమైన పునాదులు, సమగ్రతలు లేనందువల్లనే బలహీనతలు చోటుచేసుకొని ఎవరి రాజకీయాధికారం కూడా సుస్థిరం కాకుండా పోయింది.

ఇక రాజ్యాధికారం మాట ఊహలోకే రాలేదు. ఆ వైఫల్యాల శూన్యంలోకి ఈ లక్ష్యాలన్నింటికి బద్ధ విరోధి అయిన పార్టీలు వచ్చి చేరుతున్నాయి. అందుకు రుజువులను అవే యూపీ, బీహార్‌లలో చూడవచ్చు. ఆ పరిణామాలలోని వ్యంగ్య వైభవం ఏమంటే, తమ వైఫల్యాల కారణంగా పతనమైన రాజకీయాధికార పార్టీలు, అవే బద్ధ విరోధి పార్టీలకు దాసోహమనే దుస్థితి వచ్చింది. అది, ఆ కనీసపు రాజకీయాధికారాన్ని అయినా స్వయంగా సాధించుకోలేక, తమ విరోధులపై ఆధారపడి అన్న మాట. పెక్కు భంగుల్ వివేక భ్రష్ట సంపాతముల్ అన్నవిధంగా.

ఇప్పుడు, గతంలోని ఉమ్మడి ఏపీ, ఆ తర్వాత రెండు రాష్ట్రాల విషయానికి వద్దాం. మొదట చెప్పుకొన్నట్టు దళితులు, బడుగులు అనే ఆలోచనలు, చర్యలు స్వాతంత్ర్యానికి ముందునుంచి ఉన్నవే. కానీ, ఆ తర్వాత పదవీ అవకాశాలు, ఆర్థికావకాశాలు కనిపిస్తుండటంతో అవన్నీ అటువంటి అవకాశాలను పొందటం వైపు మాత్రమే మళ్లసాగాయి. రిజర్వేషన్లు అందుకు తోడయ్యాయి. రాజకీయంగా మరిన్ని పార్టీల రాకతో అవకాశాలు అన్నివైపుల నుంచి కనిపించాయి. ఎటువైపు అవకాశం లభిస్తే అటు మారటమూ జరగసాగింది. ఆ క్రమంలో రాజకీయంగా, ఆర్థికంగా సొంతానికి లాభపడటమంటూనైతే బాగానే కనిపించింది గాని, బడుగులకు రాజ్యాధికారం లేదా రాజకీయాధికారమన్నది ఒక ప్రహసనప్రాయపు గతించిన కలగా, నినాదంగా మిగిలిపోయింది.

అప్పటికీ నినాదాలు వినరావటం ఆగలేదు. కానీ, అవి రెండు విధాలుగా కనిపించసాగాయి. ఒకటి, ఆ నినాదాలతో తమ తమ బడుగు వర్గాలకు భ్రమలు కల్పించి, కొన్ని కొసరు లాభాలేవో చేసి, ఓటు బ్యాంకులుగా మార్చుకొని, తమ కోసం ఉపయోగించుకోవటంతో పాటు ఇతర పార్టీలతో బేరసారాల కోసం పాచికలుగా విసరటానికి. రెండు, రాజకీయాలకు బయట కొందరు నిజంగానే తపన చెందుతున్నా, పైన అనుకున్న విధంగా స్పష్టతలు లేక, కార్యాచరణకు కావలసిన వనరులు, వ్యవస్థలు లేక, ఐక్యతలు లేక తపన పడుతూనే మిగిలిపోవటం. ఫలితంగా ఈ రెండు విధాలైన వారు కూడా అంతిమ విశ్లేషణలో రాజ్యాధికార, లేదా రాజకీయాధికార నినాదపు కొయ్యగుర్రపు స్వారీ చేస్తుండటం మినహా, నిజమైన అర్థంలో, మౌలికమైన రీతిలో పురోగతి ఏమీ లేదు.

నినాదాల సంగతి వదిలివేస్తే, స్వాతంత్ర్యానికి ముందటితో పోల్చినప్పుడు ఈ వర్గాలు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా తగినంత ముందుకు వెళ్లాయి. వారి నినాదాలు, పరిమిత ఆచరణలు పై వర్గాల వారి రాజకీయాలపై, ప్రభుత్వాలపై ఒత్తిడులను సృష్టించి ఎంతో కొంత తెచ్చి పెడుతున్నాయి. తమ నినాదాలు ఆ మేరకు 'అధికారం' సాధిస్తున్నట్టే. తమ జన సంఖ్య అనే కోణం నుంచి చూసినప్పుడు అది అందుకు తగిన 'రాజకీయాధికార'మైనా కాదన్నది నిజమే. కానీ, అంతకుమించి సాధించుకోవటంలో వారికి మరొక రెండు బలహీనతలు కూడా ఉన్నాయి. ఒకటి, ఉన్నత తరగతులకు వలె ఆర్థిక ప్రాబల్యం, సామాజిక ప్రాబల్యం లేకపోవటం. రెండు, బడుగు వర్గాలలోని అర్బన్ వైట్ కాలర్స్‌కు, లేదా భద్రలోక్‌కు తమ సొంత అజెండాలు తప్ప గ్రామాలలో గల అసంఖ్యాకులైన బడుగుల సమస్యలు పట్టకపోవటం.



## అభిమానానికి మించిన హోదా లేదు

**- జన్మదిన వేడుకల్లో గుర్రం కేశవులు**

**ఆమనగల్లు, జనవరి 06 (అక్షర గళం):** అభిమానాన్ని మించిన హోదా లేదని, జీవితపు చివరి అంకం వరకు ప్రజలకు సేవలందిస్తానని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు అన్నారు. తన జన్మదిన వేడుకలను మంగళ వారం కాంగ్రెస్ శ్రేణులు ఆమనగల్లు పట్టణ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ర్యాలీ నిర్వహించి అంబేద్కర్, రాజీవ్ గాంధీ, రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. శ్రీశైలం హైదరాబాద్ ప్రధాన రహదారిపై బాణాసంచాలు కాల్చి సంబరాలు జరిపారు. అనంతరం శుభం కన్వెన్షన్ హాల్లో ఆయన పుట్టినరోజు వేడుకలు గుర్రం కేశవులు అభిమానులు గజమాలతో సత్కరించారు. కేక్ కటింగ్ చేసి కార్యకర్తలకు పంచి పెట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుతో ముందుకు సాగుతోందన్నారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహా, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వస్పుల శ్రీశైలం, సర్పంచ్ మండ్లి రాములు, పట్టణ అధ్యక్షుడు వస్పుల మానయ్య, కడ్తాల్ మండల అధ్యక్షుడు బీచ్య నాయక్, ఐ ఎన్ టి సి జిల్లా అధ్యక్షుడు ఎంగలి ప్రసాద్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వస్పుల శ్రీకాంత్, ఎన్ఎస్ఈయుఐ రాష్ట్ర కార్యదర్శి ఎండి ఫరీద్, నాయకులు మధుసూదన్ రెడ్డి, రవీందర్ నాయక్, ఖాదర్ ఖాద్రి, అబ్దుల్ ఖాదర్, తల్లోజు రామకృష్ణ, శ్రీను నాయక్, కాలే మల్లయ్య, రహీం, పులికంటి మైసయ్య, కుమార్ గౌడ్, కిషన్ నాయక్, దేవరశెట్టి మహేష్, శ్రీధర్ నాయక్, అంజాత్, రామకృష్ణ, గోల్డ్ రాము, రాగ్య నాయక్, గోపాల్ నాయక్, గుద్దేటి శివ తదితరులు పాల్గొన్నారు.





## మున్సిపాలిటీ అభివృద్ధే ధ్యేయం

**- డైరెక్టర్ వస్పుల శ్రీశైలం**

**ఆమనగల్లు, జనవరి 06 (అక్షర గళం):** ఆమనగల్లు మున్సిపాలిటీ అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని మార్కెట్ కమిటీ డైరెక్టర్ వస్పుల శ్రీశైలం అన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించి గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మున్సిపాలిటీ పరిధిలోని 05 వ వార్డులో టియుఎఫ్ఐడిసి నిధుల ద్వారా చేపట్టి సీసీ రోడ్డు నిర్మాణం పనులను మంగళవారం మున్సిపల్ కమిషనర్ శంకర్ నాయక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులికంటి మైసయ్య, కాలనీ వాసులతో కలిసి వస్పుల శ్రీశైలం పనులను ప్రారంభించారు. మున్సిపాలిటీలో జరిగే అభివృద్ధి కార్యక్రమాల్లో పట్టణ ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లు రవి ల సహకారంతో ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో అభివృద్ధిలో ప్రగతి కాంతులు పెట్టిస్తామని ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి, ఉచిత విద్యుత్తు, మహిళా సంఘాలకు రుణాలు వంటి పథకాలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలుస్తారని పేర్కొన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని చెప్పారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలని శ్రీశైలం పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జంతుక అశోక్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వస్పుల శ్రీకాంత్, మీడియా కన్వీనర్ జగదీష్, అనిల్, సాయి మరియు కాలనీవాసులు చెన్నయ్య, మహేష్, భీమయ్య, మైసయ్య, రఫీ, కన్నా, శివకుమార్ తదితరులు ఉన్నారు.



## అగ్ని ప్రమాద రైతును ప్రభుత్వం ఆదుకోవాలి

**- బీజేపీ రాష్ట్ర నాయకులు కండె హరిప్రసాద్**

**ఆమనగల్లు, జనవరి 06 (అక్షర గళం):** అగ్ని ప్రమాదంలో పంట నష్టపోయిన బాధిత రైతు కుటుంబాలను ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకోవాలని బీజేపీ రాష్ట్ర నాయకులు కండె హరిప్రసాద్ కోరారు. మంగళవారం మండల పరిధిలోని మేడిగడ్డ తండాకు చెందిన సొమ్లా నాయక్, మల్లయ్య నాయక్ పంట పొలంలో జరిగిన అగ్ని ప్రమాదాన్ని తెలుసుకొని వెంటనే బాధితులను పరామర్శించారు. అగ్ని ప్రమాదానికి కారణాలు, ఏమేరకు నష్టం వాటిల్లిందన్న అంశాలను వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రమాదంలో నిరుపేద రైతు కుటుంబాలు పూర్తిగా నష్టపోయారని, ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలని హరి ప్రసాద్ కోరారు. ఆయన వెంట బీజేపీ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు కర్నాటి విక్రమ్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గోరటి నర్సింహా, మాజీ కౌన్సిలర్ చెన్నకేశవులు, పార్లమెంట్ బీజేవైఎం కో కన్వీనర్ రవి రాథోడ్, సోషల్ మీడియా కన్వీనర్ నందు రాథోడ్ తదితరులు ఉన్నారు.

# ఇక మున్సిపల్ పోరు!

- ఆమనగల్లు మున్సిపాలిటీలో పార్టీల సన్నద్ధం
- పోటీకి సిద్ధమవుతున్న ఆశావహులు
- క్షేత్రస్థాయిలో పావులు కదుపుతున్న నేతలు
- ఒక్కసారిగా వేడెక్కిన రాజకీయాలు



**ఆమనగల్లు, జనవరి 06 (అక్షర గళం):** మున్సిపల్ పోరుకు రాజకీయ పార్టీలు సై అంటున్నాయి. పురపాలక సంఘం ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేపట్టింది. అందులో భాగంగా ఈనెల 10న మున్సిపాలిటీ ఓటర్ల జాబితాను ప్రకటించనున్నారు. అలాగే 11న ఎన్నికల నోటిఫికేషన్ వస్తుందంటున్న నేపథ్యంలో అధికార, ప్రతిపక్ష పార్టీలు పోరుకు సన్నద్ధమవుతున్నాయి. రాజకీయ పార్టీల గుర్తులతో ఎన్నికలు జరుగుతుండటంతో అభ్యర్థుల ఎంపిక కీలకం కానుంది. కాగా మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు పలువురు ఆశావహులు తమ ప్రయత్నాలు ప్రారంభించారు. దీంతో ఆమనగల్లు మున్సిపాలిటీలో రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి.

**మున్సిపాలిటీగా ఏర్పాటు**

ఆమనగల్లు మేజర్ గ్రామ పంచాయతీని రాష్ట్ర ప్రభుత్వం 2018 ఆగస్టు 2న మున్సిపాలిటీగా ఏర్పాటు చేసింది. దీంతో పాటు విఠాయిపల్లి గ్రామాన్ని మున్సిపాలిటీలో కలిపారు. ఆమనగల్లు, జంగారెడ్డిపల్లి, విఠాయిపల్లి, ముర్తుజపల్లి, సంకటోనిపల్లి, సాకి బండతండా, నుచ్చుగుట్టతండా, చంద్రాయణపల్లి తండాలతో మున్సిపాలిటీ విస్తరించింది. 2020లో 14,785 మంది ఓటర్లు ఉండగా ప్రస్తుతం 16,984 మందికి పెరిగారు. గత ఎన్నికల్లో బీజేపీ మెజార్టీ సీట్లు సాధించి చైర్మన్, వైస్ చైర్మన్ పదవులను దక్కించుకుంది.

**రిజర్వేషన్ల కోసం ఎదురుచూపులు**

మున్సిపాలిటీ ఎన్నికలు రానున్న నేపథ్యంలో రిజర్వేషన్లపై నాయకుల్లో టెన్షన్ పెరిగింది. గత రిజర్వేషన్లనే కొనసాగిస్తారా.. లేదా మారుస్తారా అనే సందిగ్ధం నెలకొంది. రిజర్వేషన్లు ఎలా ఉన్నా పోటీ చేయాలని కొంతమంది ఆశావహులు తమ ప్రయత్నాలు ప్రారంభించారు. తమకు అవకాశం వస్తే పోటీ చేయాలని లేదా తమ సతీమణులను రంగంలోకి దింపాలని కొందరు చూస్తున్నారు. ప్రస్తుతం పోటీ చేసేందుకు వివిధ పార్టీల నుంచి పలువురు నాయకులు పావులు కదుపుతున్నారు.

**పార్టీల ఎన్నికల బాట**

మున్సిపల్ ఎన్నికల కోసం వివిధ రాజకీయ పార్టీలు సన్నద్ధమవుతున్నాయి. మెజార్టీ కౌన్సిలర్లు గెలుపొంది చైర్మన్ పీఠాన్ని దక్కించుకోవడానికి ఎత్తుగడలు వేస్తున్నాయి. ఈ ఎన్నికలలో ఆమనగల్లు మున్సిపాలిటీలో త్రిముఖ పోరు కనిపిస్తుంది. అధికార కాంగ్రెస్తో పాటు బీజేపీ, బీఆర్ఎస్ లు పోరులో నిలవనున్నాయి. ఇప్పటికే బీజేపీ ముఖ్య నాయకులు సమావేశం నిర్వహించి వార్డుల వారీగా కొందరు నాయకులకు బాధ్యతలు అప్పగించినట్లు తెలుస్తుంది. వారు ఇంటింటికీ తిరుగుతూ బీజేపీకి ప్రచారం నిర్వహిస్తున్నారు. కాగా బీఆర్ఎస్ నాయకులు బస్తీబాట పేరుతో మున్సిపాలిటీలో వివిధ వార్డుల్లో తిరుగుతూ ప్రజలను కలుసుకుంటున్నారు. అయితే అధికార పార్టీ అయిన కాంగ్రెస్లో మాత్రం ఎన్నికల హడావుడి కనిపించడం లేదు. ఈ సారి ఆమనగల్లు మున్సిపాలిటీని దక్కించుకుని తీరుతామని కాంగ్రెస్ నాయకులు అంటున్నారు. చైర్మన్ పదవి కోసం పెద్ద నాయకులు పోటీ పడుతుండటంతో ఈసారి పోరు రసవత్తరంగా జరిగే అవకాశం ఉంది.

**ఓటర్ల వివరాలు**

| | |
|---|---|
| పురుషులు | 8,475 |
| మహిళలు | 8,509 |
| మొత్తం | 16,984 |



## వార్డుల్లోని ప్రధాన సమస్యలు పరిష్కరించండి

**- నాగిళ్ళ జగన్**

**ఆమనగల్లు, జనవరి 06 (అక్షర గళం):** ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డుల్లో ప్రధాన సమస్యలు తక్షణమే పరిష్కరించాలని ఆ వార్డు బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జీ నాగిళ్ళ జగన్ మున్సిపల్ కమిషనర్ శంకర్ నాయక్ ను కోరారు. ఈ మేరకు కాలనీవాసులతో కలిసి మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. 12వ వార్డులో సీసీ రోడ్డు, అండర్ డ్రైనేజీ వ్యవస్థ ఉందన్నారు. వీధి లైట్లు లేక పాదాచారులు, వాహనాదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇండ్ల మధ్యలో ఉన్న పాత ఇళ్ళను పాత గోడలను తొలగించాలని వినతిలో కోరినట్లు జగన్ తెలిపారు. కార్యక్రమంలో కాలనీవాసులు పల్లె నారాయణ, పల్లె బాలకృష్ణ, నాగిళ్ళ కృష్ణవేణి, పద్మ, లలిత, సునంద, బాలమణి, సంతోష, కవిత, భాగ్యమ్మ, కవిత, పల్లె శివ, ముజాహిద్, అలీమ్, అహ్మద్ తదితరులు ఉన్నారు.



## పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

**అమనగల్లు, జనవరి 06 (అక్షర గళం):** ప్రభుత్వం అమలు చేస్తు న్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తూ, ప్రజల్లోకి తీసుకెళ్లాలని శాసన మండల చైర్మన్ గుప్తా సుఖేందర్ రెడ్డి సూచించినట్లు ఆమనగల్లు పట్టణ కేంద్రానికి చెందిన ఆదివాసీ రాష్ట్రా నాయకులు కృష్ణ నాయక్ తెలిపారు. మంగళవారం అసెంబ్లీ ప్రాంగణంలో చైర్మన్ సుఖేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, ట్రైకా చైర్మన్ బెల్లయ్య నాయక్ లను మర్యాదపూర్వకంగా కలిశారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయమే లక్ష్యంగా పనిచేయాలని వారు తెలిపారని కృష్ణ నాయక్ పేర్కొన్నారు.

## మైనారిటీ మహిళ యోజన ఆర్థిక సహాయం కొరకు దరఖాస్తు చేసుకోవాలి

**- కమిషనర్ శంకర్ నాయక్**



**ఆమనగల్లు, జనవరి 06 (అక్షర గళం):** ఇందిరమ్మ మహిళ మైనార్టీ యోజన స్కీంను ముస్లిం బలహీన వర్గాల వారు సద్వినియోగం చేసుకోవాలని ఆమనగలు మున్సిపల్ కమిషనర్ శంకర్ నాయక్ కోరారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ శంకర్ నాయక్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ మైనార్టీ మహిళా యోజన పథకం, రేవంత్ అన్నా కా సహారా మిస్కినో కే లియే పథకాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇందిరమ్మ యోజన పథకంకు వితంతువు, విడాకులు తీసుకున్న వారు, నిరాశ్రయులు, ఒంటరి మహిళలు రేవంత్ అన్నా కా సహారా మిస్కినో కే లియే పథకానికి ముస్లిం ఫకీర్, దూదేకులు ముస్లిం బలహీన వర్గాలకు చెందిన వారు అర్హులని ఈ నెల 10వ తేదీలోగా ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.



## గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా

**- ఉపసర్పంచ్ ఖదీర్**

**మైనార్టీ నాయకుల ఆధ్వర్యంలో దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు**

**ఆమనగల్లు, జనవరి 06 (అక్షర గళం):** మాడ్గుల మండలం గిరికొత్తపల్లి గ్రామానికి చెందిన యండి ఖదీర్ ఉపసర్పంచ్ గా ఎన్నికైన సందర్భంగా మంగళవారం రహమంతపూర్లోని హాజ్రత్ శిరీన్ షావలి దర్గా షరీఫ్ వద్ద మైనార్టీ నాయకులతో కలిసి ప్రత్యేక చాదర్ సమర్పించి ఫాతేహాలు, దువా కార్యక్రమం చేపట్టారు. ఉప సర్పంచ్ గా ఎన్నికైనా సందర్భంగా మాడ్గుల మైనార్టీ నాయకులు సలీమ్ ఆధ్వర్యంలో మహ్మద్ ఖదీర్ ను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ ఖదీర్ మాట్లాడుతూ.. గిరికొత్తపల్లి గ్రామ అభివృద్ధే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకొని పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఖాసీం, జహంగీర్, షరీన్ బాబా, హాఫిజ్ తదితరులు పాల్గొన్నారు.



## తాండ్ర పోతేపల్లి గ్రామాల మధ్య చెట్ల తొలగింపు

**కల్వకుర్తి జనవరి 6( అక్షర గలం ):** తాండ్ర పోతేపల్లి గ్రామాల అభివృద్ధి సంక్షేమం కొరకు ప్రజల కష్ట సుఖాలను చూసే రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షులు తాండ్ర సర్పంచ్ ఆశాదీప్ రెడ్డి పోతపల్లి సర్పంచ్ తగుల్ల కొండల్ యాదవ్ రెండు గ్రామాల మధ్య రోడ్డుకు ఇరువైపులా చెట్లు భారీగా పెరగటం వల్ల ప్రయాణికులకు ఇబ్బందికరంగా మారడంతో మంగళవారం గ్రామాలలో ఇరువైపుల గ్రామాలకు వెళ్లే దారిలో గుంతలుగా మారి ఇబ్బందికరంగా ఉండడంతో జెసిబి సహాయంతో గుంతలను పూరించారు అదేవిధంగా ఇరువైపుల చెట్లను తొలగించారు రెండు గ్రామాల సర్పంచులు పరస్పరం సహకారాలు అందించడంతో రెండు గ్రామాల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో పోతపల్లి గ్రామ వార్డు మెంబర్స్ నాయకులు రామస్వామి వావిళ్ళ కొండల్ అశోక్ కుమార్ మార్కం దేయుడు యాదగిరి మల్లేష్ యాదవ్ బాలస్వామి సాయి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మిస్సింగ్ కేసు నమోదు

**ఎస్ ఐ టు రాజశేఖర్**

**కల్వకుర్తి జనవరి 6 (అక్షర గళం):** కల్వకుర్తి పట్టణానికి చెందిన ఉల్పర నీలమ్మ సిపిఎం ఆసుపత్రిలో ఆయాగా పనిచేస్తూ కుటుంబంతో కల్వకుర్తి పట్టణంలో నివసిస్తుంది. అయితే సోమవారం నాడు మధ్యాహ్నం ఒంటి గంట నరకు కుటుంబ సభ్యుల విషయంలో గొడవపడి ఇంటి నుండి బయటికి వెళ్లి తిరిగి రాలేదని అతని భర్త ఉల్పర కృష్ణయ్య మంగళవారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు ఈ మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు కల్వకుర్తి ఎస్సై 2 రాజశేఖర్ తెలిపారు.

## వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సెక్రటరీ సర్వీసెస్ గా జూలూరి రమేష్ బాబు పదవి బాధ్యతల స్వీకరణ

**కల్వకుర్తి జనవరి 6 (అక్షర గళం):** వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సెక్రటరీ సర్వీసెస్ గా జూలూరి రమేష్ మంగళవారం పదవి బాధ్యతలు స్వీకరించారు క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు సిద్ధ వెంకట సూర్య ప్రకాష్ రావు నుండి నియామక పత్రాలని అందుకొని బాధ్యతలు చేపట్టారు అనంతరం జూలూరి రమేష్ బాబు మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో కొనసాగుతున్న వాసవి క్లబ్ సేవలను బలోపితం చేసి మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి సమాజంలో అన్ని వర్గాలకు సేవలందించే విధంగా ప్రణాళిక ప్రకారం ముందుకు సాగుతామన్నారు వివిధ దేశాలతో పాటు దేశంలోని వివిధ ప్రాంతాలలో వాసవి క్లబ్ సేవలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు ఎన్నో అవార్డులు సాధించి సేవలకు వన్నె తెచ్చిన ఘనత వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ నేషనల్ ది అని తెలిపారు సైనికుల సంక్షేమం నిధి కోసం వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మకు 25 లక్షల చెక్కు అందించామన్నారు ఈ సంవత్సరంలో నూతన అధ్యక్షుని ఆధ్వర్యంలో విభిన్న కార్యక్రమాలు చేపట్టి మరింత ముందుకు తీసుకువెళ్లి మరిన్ని అవార్డులు సాధించే దిశగా ప్రణాళిక ప్రకారం పని చేస్తామని జూలూరి రమేష్ బాబు రాజేశ్వరి దంపతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ మాజీ అధ్యక్షుడు ఇరుకుల రామకృష్ణ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా రమేష్ బాబు దంపతులను పలురు శాలువాలతో ఘనంగా సత్కరించారు.







# సామాజిక తెలంగాణ సాధన కోసం కలిసి నడుద్దాం

**తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత**

**మద్దతుదారులతో కిక్కిరిసి పోయిన జాగృతి కార్యాలయం**



సమావేశంలో మాట్లాడుతున్న కల్వకుంట్ల కవిత

**అక్షర గళం, హైదరాబాద్ :** సామాజిక తెలంగాణ సాధన కోసం కలిసి నడుద్దామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పిలుపునిచ్చారు. మంగళవారం బంజారాహిల్స్ లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో కవిత ని తెలంగాణ ఉద్యమ కారుల జేఏసీ నాయకులు ప్రజా సంఘాలు, ఉద్యోగ, కుల సంఘాలు, వివిధ యూనివర్సిటీల విద్యార్థి సంఘాల నాయకులు కలిసి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. కవితకు సంఘీభావం తెలిపేందుకు రాష్ట్రం నలు మూలల నుంచి పెద్ద సంఖ్యలో జాగృతి కార్యకర్తలు, అభిమానులు, వివిధ ప్రజా సంఘాలు, విద్యార్థి, కుల సంఘాలు, కార్మిక సంఘాల నాయకులు, సింగరేణి కార్మికులు, ఉద్యమకారులు తరలి వచ్చారు. దీంతో హైదరాబాద్ లోని జాగృతి కార్యాలయం కిక్కిరిసి పోయింది. జాగృతి కార్యకర్తలు, అభిమానులు జై కవితక్క అంటూ నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా వారందరికీ అభివాదం చేసి ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ కోసం మీ ఆధ్వర్యంలో రాబోయే పార్టీకి మా మద్దతు ఉంటుందని వారంతా కవిత కి భరోసా ఇచ్చారు. సింగరేణి కార్మికులు, హెచ్ఎంఎస్, ప్రభుత్వ ఉద్యోగుల సంఘం, బీసీ సంఘం, అన్ని యూనివర్సిటీల విద్యార్థి సంఘాలు, తొలి , మలి దశ ఉద్యమకారుల జేఏసీ, తెలంగాణ ప్రాంతీయ ఉద్యమ సమితి, తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల జేఏసీ, ఉద్యమకారుల జేఏసీ స్టేట్ కమిటీ, తెలంగాణ పొలిటికల్ జేఏసీ, ఆటో యూనియన్ నాయకులు, మహిళా సంఘాలు, కుల సంఘాల నాయకుల బాధ్యులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు కవిత ని కలిసిన వారిలో ఉన్నారు. మీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబోతే పార్టీ ద్వారా తెలంగాణలో అన్ని వర్గాలకు మేలు జరుగుతుందన్న నమ్మకం ఉందని వారంతా కవిత తో అన్నారు. మీ బాటలో మీతో పాటు కలిసి నడుస్తామని ధైర్యమిచ్చారు. దీంతో కవిత చాలా సంతోషం వ్యక్తం చేశారు. తనపై నమ్మకం పెట్టి ఇంత దూర వచ్చిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగానే నిరంతరం తన పోరాటం ఉంటుందని చెప్పారు. ప్రజాస్వామ్య పద్దతిలో నడిచే తమకు అందరూ మద్దతివ్వాలని కోరారు.

## ప్రొబిషన్ ఎక్సైజ్ స్టేషన్ కార్యాలయ మార్పు

**కల్వకుర్తి ఎక్సైజ్ సిఐ వెంకట్ రెడ్డి**

**కల్వకుర్తి జనవరి 6 (అక్షర గళం):** కల్వకుర్తి రెవెన్యూ డివిజన్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ కార్యాలయాన్ని కల్వకుర్తి మార్కెట్ యార్డ్ లోని రైతు విశ్రాంతి భవనంలోనికి మంగళవారం మార్చినట్లు కల్వకుర్తి ఎక్సైజ్ సి ఐ వెంకట్ రెడ్డి మీడియాకు తెలిపారు. గాంధీ నగర్ లో కొనసాగుతున్న కార్యాలయాన్ని తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రైవేట్ భవనాల నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఇచ్చిన ఆదేశాల మేరకు మార్చినట్లు ఎక్సైసిఐ వెంకట్ రెడ్డి తెలిపారు ఫిర్యాదులు ఏమైనా సమాచారం ఉంటే నూతన కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

## నేడు అభివృద్ధి పనులకు భూమి పూజ

**ఆమనగల్లు, జనవరి 06 (అక్షర గళం):** ఆమనగల్లు మున్సిపాలిటీలో (నేడు) బుధవారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అభివృద్ధి పనులకు భూమి పూజలు చేయనున్నట్లు మున్సిపల్ కమిషనర్ శంకర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు ఆమనగల్లులో టీయూఎఫ్ఐడీసీ నిధులు 2 కోట్ల రూపాయలతో నిర్మించనున్న మున్సిపల్ కార్యాలయ భవనానికి, రూ.2.10 కోట్లతో అన్ని వార్డులలో భూగర్భ డ్రైనేజీ నిర్మాణం పనులకు భూమి పూజ చేస్తారని కమిషనర్ చెప్పారు.



## విదేశీ ఎంబీబీఎస్ సీట్ల పేరుతో భారీ మోసం

**అక్షర గళం, హైదరాబాద్ :** విదేశాల్లో ఎంబీబీఎస్ సీటు ఇప్పిస్తామని నమ్మించి లక్షల రూపాయలు వసూలు చేసి మోసానికి పాల్పడ్డ కన్సల్టెన్సీపై చైతన్యపురి పోలీస్ స్టేషన్‌లో చీటింగ్, ఫ్రాడ్ కేసు నమోదు అయ్యింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... విదేశాల్లో వైద్య విద్యకు సంబంధించిన నకిలీ హామీలు ఇచ్చి డబ్బులు తీసుకుని, ఆ తరువాత ఎలాంటి సౌకర్యాలు కల్పించకుండా మోసం చేసిన కన్సల్టెన్సీ యజమాని హేమంత్ రెడ్డిపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు ఈ ఘటనలో బాధితుడు మాజీ మావోయిస్టు కావడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. పోలీసులు ఈ వ్యవహారాన్ని సీరియస్ క్రైమ్‌గా పరిగణించి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. కన్సల్టెన్సీ కార్యకలాపాలు, ఆర్థిక లావాదేవీలపై లోతైన విచారణ చేస్తున్నారు.



# తెలుగులోనే అభియోగపత్రం... పోలీస్ చరిత్రలో కొత్త అధ్యాయం

- తొలిసారిగా దుండిగల్ పోలీస్ స్టేషన్ లో రూపకల్పన
- రెండు కేసులను తెలుగులో రూపొందించిన మహిళా కానిస్టేబుల్ స్వరూప
- స్థానిక భాషలో చార్జ్ షీట్ లను రూపొందించడంపై ప్రశంసలు.
- అభినందించిన రాష్ట్ర డిజిపి శశిధర్ రెడ్డి, సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయల్

**అక్షరగళం, దుండిగల్:** గ్రామీణ ప్రాంతాలు, పట్టణాల పరిసరాల్లో ఇప్పటికీ ఆంగ్ల భాషపై పట్టు లేని వారి సంఖ్య ఎక్కువగా ఉన్న నేపథ్యంలో, ఇంగ్లీషులో ఉన్న పోలీస్ పత్రాలు, చార్జ్‌షీట్లు సామాన్యులకు అర్థం కాకపోవడం ఒక ప్రధాన సమస్యగా ఉంది. దీనిని అధిగమించేందుకు తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఒక సరికొత్త అధ్యాయానికి నాంది పలికారు. దుండిగల్ పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న మహిళా హెడ్ కానిస్టేబుల్ స్వరూప తెలుగు భాషలో చార్జ్ షీట్ లను రూపొందించడంపై రాష్ట్ర పోలీసు డిజిపి శశిధర్ రెడ్డి ప్రశంసించారు. ఉన్నతాధికారుల సహకారంతో స్థానిక భాష అయిన తెలుగులో అభియోగ పత్రాలను అందించి నూతన విధానానికి శ్రీకారం చుట్టారు.

**తొలిసారిగా తెలుగులో..**

ప్రభుత్వ కార్యాలయాలు, న్యాయ ప్రక్రియలు అన్నీ ఆంగ్ల భాషకే పరిమితమవుతున్న కాలంలో, ప్రజల మాతృభాషలోనే న్యాయ సంబంధిత వివరాలను రిపోర్టులను అందించాలన్న దృక్పథంతో దుండిగల్ పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న మహిళా హెడ్ కానిస్టేబుల్ స్వరూప పోలీస్ శాఖలో కొత్త ఒరవడికి తెర లేపారు. 2025 సంవత్సరంలో తనకు కేటాయించిన రెండు కేసుల్లో పూర్తిగా తెలుగులోనే దర్యాప్తు పూర్తి చేసి అభియోగపత్రాలు దాఖలు చేయడం ద్వారా బాధితులు, నిందితులు కేసు వివరాల చార్జిషీట్లను సులువుగా అర్థం చేసుకునే ప్రక్రియను మరింత దగ్గర చేశారు. ఎటువంటి తప్పులకు తావు లేకుండా పూర్తిగా తెలుగులో చార్జి షీట్ లను రూపొందించి ఉన్నత అధికారులకు విజయవంతంగా నివేదించారు.

**రెండు కేసులలో...**

మొదటి కేసులో బౌరంపేట్‌కు చెందిన వెంకటేష్ అనే వ్యక్తి తన కిరాణా దుకాణంలో అక్రమంగా మద్యం నిల్వలు ఉంచి విక్రయాలు జరుపుతున్నట్టు తేలడంతో, దుండిగల్ పోలీసులు అతడిని అదుపులోకి తీసుకున్నారు. స్వాధీనం చేసుకున్న మద్యం సీసాల ఆధారంగా ఎక్సైజ్ చట్టం కింద కేసు నమోదు చేసి, మేడ్చల్ మొదటి తరగతి మేజిస్ట్రేట్ కోర్టుకు పూర్తిగా తెలుగులోనే అభియోగపత్రం సమర్పించడం తెలంగాణ రాష్ట్ర పోలీస్ వ్యవస్థలో అరుదైన ఘట్టంగా నిలిచింది. మరో ఘటనలో అర్ధరాత్రి సమయంలో అదృశ్యమైన 35 ఏళ్ల వలస కూలీ మహిళ, ఆమె నాలుగేళ్ల కుమార్తె కేసులో స్వరూప వేగంగా స్పందించారు. భర్త ఇచ్చిన ఫిర్యాదుపై కేసును తక్షణమే ఛేదించి తల్లి-పాపను సురక్షితంగా గుర్తించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. అనంతరం ఈ ఘటనపై తన దర్యాప్తు తుది నివేదికను కూడా తెలుగులోనే ఏసీపీ మేడ్చల్ శంకర్ రెడ్డికి సమర్పించారు.

**ప్రశంసించిన డిజిపి**

ప్రజలకు సులభంగా అర్థమయ్యే విధంగా తెలంగాణ రాష్ట్ర అధికార భాషల్లో ఒకటైన తెలుగులోనే అభియుగ పత్రాలను రూపొందించిన విధానాన్ని మహిళా హెడ్ కానిస్టేబుల్ స్వరూప ఉన్నతాధికారుల ప్రశంసలు అందుకున్నారు. ఇటీవల బంజారా హిల్స్‌లోని తెలంగాణ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో, రాష్ట్ర డీజీపీ బి. శివధర్ రెడ్డి, ఐపీఎస్., సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయల్, ఐపీఎస్., సమక్షంలో 50 మంది పోలీస్ సిబ్బందికి ప్రశంసలు అందుకున్న సైబర్ యోధుల్లో ఒకరిగా నిలవడం ఆమె కృషికి నిదర్శనం. మాతృభాషలో న్యాయ ప్రక్రియను ప్రజలకు చేరువ చేసిన ఈ ప్రయత్నం, భవిష్యత్తులో పోలీస్ శాఖలో ఒక మార్గదర్శకంగా మారనుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఒక పోలీస్ శాఖలోనే కాకుండా అన్ని ప్రభుత్వ శాఖలలో స్థానిక భాష అయినా తెలుగులోనే ఉత్తర ప్రత్యుత్తరాలు, నివేదికలు రూపొందించే విధంగా ప్రభుత్వం కృషి చేయాలని ఈ సందర్భంగా కోరుతున్నారు.







## రాష్ట్ర పర్యాటక ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుకు బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక అందజేత



**కల్వకుర్తి జనవరి 6 (అక్షర గళం):** తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలో ఈనెల 9 10 11న జరిగే శ్రీ శ్రీ శ్రీ వేదాద్రి లక్ష్మీనరసింహ బ్రహ్మోత్సవాలలో పాల్గొనాలని మంగళవారం రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించి ఆహ్వాన పత్రికను ఆలయ ధర్మకర్త జి శ్రీనివాసమూర్తి అందజేశారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెర్ల వెంకట్రెడ్డి మాజీ సింగిల్ విండో చైర్మన్ అంజయ్య గౌడ్ అశోక్ బాబు మాజీ ఉపసర్పంచును నరసింహులు అజీజ్ మండల మైనార్టీ సెల్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## మానసిక ఒత్తిడితో యువతను ఆత్మహత్యల వైపు నడిపిస్తుండడం బాధాకరం

**సైబరాబాద్ పోలీస్ కమీషనర్**



**అక్షర గళం, సైబరాబాద్:** బతకడం కోసం, విజ్ఞానం కోసం నేర్చుకోవాల్సిన చదువులు.. యువతను మానసిక ఒత్తిడికి గురిచేసి వారిని ఆత్మహత్యల వైపు నడిపిస్తుండడం బాధాకరమని సైబరాబాద్ పోలీస్ కమీషనర్ అన్నారు. ఇటీవల బడికి వెళ్లేందుకు సిద్ధం కావాలని తల్లిదండ్రులు చెప్పడంతో అందుకు ఇష్టంలేని బాలుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధి లో జరిగింది.ఈ సందర్భంగా సైబరాబాద్ పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ చదువుల ఒత్తిడితో ఇక జీవితంలో ఏమీ లేదననే రీతిలో విద్యార్థులు తమకు తాముగా మరణ శాసనం రాసుకుంటున్నారు. జీవితంలో పరీక్షలు అనేవి ఒక భాగం మాత్రమే అని.. పరీక్షలే జీవితం కాదు. కేవలం చదువే జీవితం కాదు. చదువు లేకున్నా విషయజ్ఞానాన్ని, హార్డ్ వర్క్, ప్యాషన్ ను నమ్మి ఎంతో మంది జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించారన్నారు. నిరుపేద కుటుంబంలో పుట్టి.. చెప్పులు కుడుతూ వీధి దీపాల కింద చదివి అబ్రహాం లింకన్ అమెరికన్ ప్రెసిడెంట్ అయ్యారన్నారు. జీవితంలో పెద్దగా చదువు లేనప్పటికీ పట్టుదల, కృషి ఉంటే గొప్పవారు కావచ్చని శ్రీనివాస రామానుజన్, రజనీకాంత్, నవాజుద్దీన్ సిద్ధికీ, మార్క్ ట్వెయిన్, స్టీవ్ జాబ్స్, షేక్ స్పియర్, మైఖేల్ ఫారడే, గ్రెగర్ మెండల్, విన్ స్టన్ చర్చిల్, అబ్రహాం లింకన్, ఆల్బర్ట్ ఐన్ స్టీన్ తదితరులు నిరూపించారన్నారు. ర్యాంకులు, మార్కులు, తోటి విద్యార్థులతో పోలికలు.. ఇవన్నీ కలగలిపి విద్యార్థులను తీవ్రమైన ఒత్తిడిలోకి నెట్టేస్తున్నారన్నారు. ర్యాంకుల కోసం నిత్యం పుస్తకాలతో కుస్తీ పడుతూ విద్యార్థులు మానసిక ఒత్తిడికి లోనవుతున్నారన్నారు. దేశమంతటా వెలుగుచూస్తున్న విద్యార్థుల బలవన్మరణాలు సామాజిక రుగ్మతగా పరిణమిస్తున్నాయన్నారు. చదువు మనిషిని సంస్కరించాలి.. చదువు జీవన వికాసానికి ఉపయోగపడాలి కానీ జీవన వినాశనానికి కాదన్నారు. జీవితంలోనైనా, ఆటలోనైనా గెలుపోటములు సహజం. ఓటమిని చూసి భయపడొద్దు.. అధైర్యపడొద్దు, క్రుంగిపోవద్దు. ఆత్మన్యూనత భావానికి లోనూ కావద్దన్నారు. అపజయం నుంచి నేర్చుకొని బౌన్స్ బ్యాక్ కావాలి. వైఫల్యాలే రేపటి విజయానికి బంగారు బాటలు చరిత్రలో గొప్పగొప్ప వాళ్లంతా ఓటమి రుచి చూసిన వారే. ఓటమి ఎన్నో గెలుపు పాఠాలను నేర్పుతుందన్నారు. తాము ఎక్కడ తప్పు చేస్తున్నామని ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు. మిక్కీమౌస్ క్యారెక్టర్ సృష్టికర్త వాల్ట్ డిస్నీ, అబ్రహాం లింకన్, బల్బు కనిపెట్టిన థామస్ ఆల్వా ఎడిసన్, టెలిఫోన్ కనిపెట్టిన అలెగ్జాండర్ గ్రాహంబెల్, విమానాన్ని కనిపెట్టిన రైట్ బ్రదర్స్ , పర్వాతారోహకుడు టెంజింగ్ నార్గే తదితరులందరూ ఓటమిని ఒప్పుకోలేదు.. మళ్లీ మళ్లీ ప్రయత్నించి తాము అనుకున్న లక్షాలను సాధించారన్నారు. వారిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకువెళ్లాలన్నారు. భవిష్యత్తు గురించి ప్రణాళికలు రచించుకోవాలన్నారు. . మనం ఎంచుకున్న రంగంలో ఇదివరకే విజయం సాధించిన వారి సూచనలు తీసుకోవాలన్నారు.

**సైబరాబాద్ పోలీసుల సూచనలు..**

మీ పిల్లల మార్కులు, ర్యాంకుల కంటే కూడా వారి జీవితం, వారి యొక్క జీవించే హక్కు, వారు జీవించి ఉండడం మీకు అత్యంత ప్రాధాన్యమైనదని మీరు గుర్తించుకోవాలన్నారు. ప్రెషర్ కుక్కర్ చదువులు విద్యార్థులను ఒత్తిడికి గురి చేస్తాయి. మార్కులు, ర్యాంకుల వేటలో విద్యార్థులపై ఒత్తిడి చేయడం మొదటికే చేటు చేస్తుందన్నారు. మార్కులు జీవితనైకి భవిష్యత్తు కి కొలమానం కాదని వారికి అర్థమయ్యేలా విడమర్చి చెప్పాలన్నారు. పరీక్షల్లో ఫెయిల్ అయినంత మాత్రాన అన్ని దారులు మూసుకుపోయాయని అనుకోవద్దని, వివిధ రంగాల్లో తమదైన ముద్రా వేసి జీవితం లో పైకి ఎదిగిన వారు ఎన్నో రంగాల్లో ఉన్నారన్నారు. పిల్లల ఆసక్తిని బట్టి ప్రోత్సహించాలన్నారు. పిల్లలు డిప్రెషన్ నుంచి బయటకు రాలేకపోతే మంచి సైకాలజిస్ట్ ను సంప్రదించాలన్నారు. విద్యాపరమైన లక్ష్యాలను సాధించలేకపోవడం అంటే మనిషి జీవించే అర్హతను కోల్పోవడం కాదని తెలపాలన్నారు. స్వభావ సామర్థ్యాల్లో ఏ ఇద్దరూ విద్యార్థులు ఒకే విధంగా ఉండరన్న సత్యాన్ని గ్రహించి తరచూ ఇతరులతో పోల్చకుండా చూడాలన్నారు. పిల్లల కోసం పెద్దలు రోజూ కొంత సమయం కేటాయించాలన్నారు. వారి సమస్యలను అర్థం చేసుకుని పరిష్కారం చూపే ప్రయత్నం చేయాలన్నారు. విద్యార్థికి ఆసక్తి ఉన్న గ్రూప్ లలో నే జాయిన్ చేయడం ఉత్తమమన్నారు. పరిమిత అవకాశాలు, అసంఖ్యాక అభ్యర్థుల మధ్య కొనసాగే పోరులో విజయ సంభావ్యతకు సంబంధించిన అవగాహన కల్పించడం ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల కనీస బాధ్యత అన్నారు. పరీక్షల్లో మంచి మార్కులు తెచ్చుకోవాలని పిల్లలపై ఒత్తిడి చేయడం, హోమ్ వర్క్, స్టడీ అవర్స్, డైలీ ఎగ్జామ్స్, వీక్లీ టెస్ట్...ఇలా కోచింగ్ సెంటర్లలో క్షణం తీరిక లేకుండా విద్యార్థులపై తీవ్రమైన ఒత్తిడి తేవడం మంచిది కాదన్నారు. విద్యార్థులు డిప్రెషన్ నుంచి బయట పడేందుకు వారిని వ్యాయామం, యోగా మెడిటేషన్ చేయమని ప్రోత్సహించాలన్నారు. మోటివేషనల్ బుక్స్, గొప్ప గొప్ప వారి జీవిత చరిత్రలను చదివేలా ఎంకరేజ్ చేయాలన్నారు. పరీక్షల రకాలు, వాటి స్వభావాలు, లక్ష్యాలు, ప్రణాళికల రూపకల్పనలతో పాటు జీవిత ప్రాధాన్యాన్ని వివరిస్తే, ఓటమిని సైతం గెలుపుగా మలచుకునే విశ్వాసం విద్యార్థుల్లో కలిగించాలన్నారు.

## గుర్తు తెలియని మహిళ హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైది

**అక్షర గళం,శామీర్ పేట:** ఓ గుర్తు తెలియని మహిళను హత్య చేసిన నిందితుడికి జీవిత ఖైది శిక్షతో పాటు రూ.1000 లు జరిమానా జిల్లా అధనపు సెషన్స్ న్యాయ మూర్తి తీర్పు ఇచ్చారు. ఈ సంఘటన శామీర్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం......ఓల్డ్ అల్వాల్ గ్రామం, మంగాపురం కాలనీకి చెందిన సడ్డి విష్ణువర్ధన్ రెడ్డి గత రెండు సంవత్సరాలుగా హెచ్ఎండిఎ ఓఆర్ ఆర్ ప్లాంటెషన్ రక్షణ కాంట్రాక్టు పనులు నిర్వహిస్తూ ఓఆర్ఆర్ పరిసరాల్లోని మొక్కల సంరక్షణ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారని తెలిపారు. ఆయన వద్ద 9 వాటర్ ట్యాంకర్లు, 20 మంది కార్మికులు పని చేస్తుండగా వారానికి ఒకసారి మొక్కలకు నీరు పడుతుంటారు. 2019 మార్చి 16న ట్యాంకర్ డ్రైవర్ యాదగిరి ఓఆర్ఆర్ ప్లాంటెషన్ ప్రాంతంలో ఉప్పల్ సర్కిల్ పరిధిలో మొక్కలకు నీరు పడుతుండగా అక్కడ పని చేస్తున్న కార్మికులు సుమారు 30, 35 సంవత్సరాల గల ఓ గుర్తు తెలియని మృత దేహం చిన్న రాళ్ళ మధ్య తీవ్రంగా కుళ్ళిపోయిన స్థితిలో కనిపించడంతో యాదగిరి ఫోన్ ద్వారా విష్ణువర్ధన్ రెడ్డికి తెలియజేశారు. ఈ విషయాన్ని శామీర్ పేట పోలీసులకు ఫిర్యాదు చేయగా ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తు లో నింధితుడు మగాని రాములు ని అదుపులోకి తీసుకుని విచారించగా మహిళను హత్య చేసి మొబైల్ ఫోన్ ను దొంగలించినట్లు ఒప్పుకున్నాడు. అనంతరం నింధితుడిని అరెస్టు చేసి రిమాండ్కు తరలించి న్యాయ స్థానం ముందు హజరు పరిచారు. కేసు వాదొప వాదాలు విన్న న్యాయమూర్తి మంగళవారం అతనికి జీవిత ఖైదితో పాటు రూ.1000 ల జరిమానా విధిస్తూ శిక్ష విధించారు.

## 'రష్యా చమురు'పై రిలయన్స్ స్పష్టత




భారత్‌కు చెందిన ప్రముఖ సంస్థ రిలయన్స్ ఇండస్ట్రీస్ గత కొంతకాలంగా రష్యా చమురును దిగుమతి చేసుకుంటోందంటూ అంతర్జాతీయ మీడియాలో జరుగుతోన్న ప్రచారంపై ఆ సంస్థ స్పందించింది. ఆ కథనాలన్నీ అవాస్తవమని వెల్లడించింది. ఇలాంటి అసత్య వార్తలతో తమ ప్రతిష్ఠను దెబ్బతీస్తున్నారని పేర్కొంది. ఈ మేరకు సామాజిక మాధ్యమాల వేదికగా రిలయన్స్ ఇండస్ట్రీస్ మంగళవారం దీనిపై ప్రకటన విడుదల చేసింది. ''రష్యా చమురుతో ఉన్న మూడు నౌకలు రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు చెందిన జామ్‌నగర్ రిఫైనరీకి బయల్దేరాయంటూ బ్లూమ్‌బర్గ్ కథనం రాసింది. అది పచ్చి అబద్ధం. గత మూడు వారాల్లో జామ్‌నగర్ రిఫైనరీ రష్యా నుంచి ఎటువంటి కార్గోను స్వీకరించలేదు. జనవరిలోనూ రష్యా చమురు డెలివరీలు ఉంటాయని మేం అనుకోవడం లేదు. జనవరి డెలివరీలకు సంబంధించి రష్యా చమురు కొనుగోళ్లను మేం తిరస్కరించామన్న విషయాన్ని వారు విస్మరించి.. మా ప్రతిష్ఠను దెబ్బతీసేలా తప్పుడు కథనం రాశారు. పారదర్శక జర్నలిజంలో ముందుంటామని చెప్పేవారు ఇలాంటి అసత్య కథనాలను ప్రచురించడం బాధాకరం'' అని రిలయన్స్ తమ ప్రకటనలో స్పష్టం చేసింది. గుజరాత్‌లోని జామ్‌నగర్ రిఫైనరీ.. ప్రపంచంలోనే అతిపెద్ద చమురు శుద్ధి కేంద్రం. భారత ఇంధన సరఫరా, ఎగుమతుల్లో ఈ రిఫైనరీ కీలక పాత్ర పోషిస్తోంది. ఈ చమురు శుద్ధి కేంద్రానికి రష్యా చమురు వెళ్తోందంటూ గతవారం బ్లూమ్‌బర్గ్ కథనం రాసింది. దాదాపు 2.2 మిలియన్ బ్యారెళ్ల ఉరల్స్ (రష్యా ప్రధాన చమురు)ను ఈ నౌకలు తీసుకెళ్తున్నాయని, జనవరిలో ఈ కార్గోల డెలివరీ ఉండొచ్చని ఆ కథనం పేర్కొంది. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తోందన్న కారణంతో భారత్‌పై అమెరికా అదనపు సుంకాలు విధించిన వేళ ఈ వార్త తీవ్ర చర్చనీయాంశమైంది. ఈ క్రమంలోనే తాజాగా రిలయన్స్ దీనిపై స్పష్టతనిచ్చింది. మరోవైపు, మంగళవారం నాటి ట్రేడింగ్‌లో రిలయన్స్ షేర్లు నష్టాల్లో కొనసాగుతున్నాయి. మదుపర్లు లాభాల స్వీకరణకు మొగ్గుచూపడంతో షేర్ల ధర దాదాపు 3 శాతానికి పైగా కుంగింది. ఉదయం 10.15 గంటల సమయంలో ఎన్ఎస్ఈలో రిలయన్స్ షేరు ధర 3.20శాతం నష్టంతో రూ.1527.60 వద్ద ట్రేడ్ అవుతోంది. బీఎస్ఈలోనూ 3.18శాతం నష్టంతో రూ.1527.90 వద్ద కొనసాగుతోంది.

## సింగిల్ ఛార్జింగ్‌తో 400 km...



విద్యుత్ ద్విచక్రవాహన సంస్థ సింపుల్ ఎనర్జీ.. కొత్త సింపుల్ వన్, సింపుల్‌వన్స్ స్కూటర్లలో జనరేషన్ 2 వెర్షన్‌ను తాజాగా విడుదల చేసింది. ఈ స్కూటర్‌ను ఒకసారి ఛార్జింగ్ చేస్తే 400 కిలోమీటర్లు ప్రయాణించొచ్చు. విద్యుత్ ద్విచక్ర వాహన కేటగిరీలో ఇప్పటి వరకు ఇదే అత్యధికం.

## అమెజాన్ పేలో ఎఫ్‌డీ సేవలు.. 8%వరకు వడ్డీ



ప్రముఖ ఇకామర్స్ సంస్థ అమెజాన్‌కు చెందిన ఆర్థిక సేవల విభాగం అమెజాన్ పే కొత్త సర్వీసులను ప్రారంభించింది. ప్రస్తుతం యూపీఐ, బిల్ పేమెంట్స్ వంటి సేవలందిస్తున్న అమెజాన్ పే.. కొత్తగా ఫిక్స్‌డ్ డిపాజిట్ రూపంలో పెట్టుబడులు పెట్టే అవకాశం కల్పిస్తోంది. ఇందుకోసం నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలు, స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు, కమర్షియల్ బ్యాంకులతో జట్టు కట్టింది. అమెజాన్ పేలో ఫిక్స్‌డ్ డిపాజిట్లు చేయడానికి ప్రత్యేకంగా సేవింగ్స్ ఖాతా తెరవాల్సిన అవసరం లేదు. అమెజాన్ పే యాప్ ద్వారానే సులువుగా అధిక వడ్డీ రేటుకు ఎఫ్‌డీ చేయొచ్చు. శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్, సూర్యోదయ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్, సౌత్ ఇండియన్ బ్యాంక్, స్లైస్, ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్‌తో పాటు శ్రీరామ్ ఫైనాన్స్, బజాజ్ ఫైనాన్స్‌తో అమెజాన్ పే భాగస్వామ్యం కుదుర్చుకుంది. రూ.1000 మొదలుకొని ఎంతైనా ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయొచ్చని అమెజాన్ పే తెలిపింది. వార్షికానికి 8 శాతం వరకు వడ్డీ పొందొచ్చని పేర్కొంది. మహిళా ఇన్వెస్టర్లకు శ్రీరామ్ ఫైనాన్స్‌లో ఫిక్స్‌డ్ డిపాజిట్లపై 0.5 శాతం అదనపు వడ్డీ లభిస్తుందని పేర్కొంది. భాగస్వామ్య బ్యాంకుల్లో ఎఫ్‌డీలపై డిపాజిట్ ఇన్సూరెన్స్ అండ్ క్రెడిట్ గ్యారెంటీ కార్పొరేషన్(DICGC) కింద రూ.5 లక్షల వరకు బీమా హామీ ఉంటుందని అమెజాన్ పే వెల్లడించింది. అమెజాన్ యాప్‌లోని 'అమెజాన్ పే' సెక్షన్‌లో ఫిక్స్‌డ్ డిపాజిట్ అనే ఆప్షన్ కనిపిస్తుంది. టర్మ్స్ అండ్ కండీషన్స్‌ను పూర్తి చేశాక.. నచ్చిన ఆర్థిక సంస్థను, డిపాజిట్ కాలవ్యవధిని ఎంచుకోవచ్చు. వడ్డీ రేట్లు ఏ బ్యాంకులో ఎక్కువ ఉన్నాయో పోల్చి చూసుకోవచ్చు. ఎలాంటి పత్రాలు అవసరం లేకుండా పూర్తిగా డిజిటల్ ప్రక్రియలో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయొచ్చని అమెజాన్ పే తెలిపింది.

## అదానీ ₹1000 కోట్ల ఎన్‌సీడీలు ఇష్యూ

**ఢిల్లీ:** అదానీ ఎంటర్‌ప్రైజెస్ మూడో విడత నాన్ కన్వర్టబుల్ డిబెంచర్ల పబ్లిక్ ఇష్యూకు అనూహ్య స్పందన లభించింది. మొత్తం రూ.1000 కోట్ల విలువైన ఎన్‌సీడీల జారీ ప్రారంభమైన 45 నిమిషాల్లోనే సబ్‌స్క్రిప్షన్ పూర్తయ్యింది. ప్రాథమిక ఇష్యూ పరిమాణం రూ.500 కోట్లు కాగా.. 10 నిమిషాల్లోనే పూర్తిగా సబ్‌స్క్రైబ్ అయ్యింది. గ్రీన్ షూ ఆప్షన్‌తో (స్పందన ఆధారంగా) కలిపి మొత్తం వెయ్యి కోట్ల రూపాయల ఎన్‌సీడీల సబ్‌స్క్రిప్షన్ గంటలోపే పూర్తయ్యింది. ప్రారంభమైన ఈ ఇష్యూ జనవరి 19న ముగియనుంది. బీఎస్ఈ, ఎన్ఎస్ఈల్లో ఈ ఎన్‌సీడీలను నమోదు చేయనున్నారు. ఫస్ట్ కమ్ ఫస్ట్ సర్వ్‌డ్ విధానం కింద తొలుత దరఖాస్తు చేసుకున్నవారికి ఎన్‌సీడీల కేటాయింపులో ప్రాధాన్యం ఇవ్వనున్నారు. వార్షికంగా ఈ ఎన్‌సీడీలపై 8.9% ప్రతిఫలాన్ని సంస్థ ఆఫర్ చేస్తోంది. ఇక్రా, కేర్ రేటింగ్స్ నుంచి AA (స్టేబుల్ అవుట్‌లుక్) రేటింగ్ పొందింది. ఇదే రేటింగ్ కలిగిన బాండ్లు, ఫిక్స్‌డ్ డిపాజిట్లతో పోలిస్తే అధిక ప్రతిఫలం ఇస్తుండడంతో రిటైల్ మదుపర్లు కొనుగోళ్లకు పోటీపడ్డారు. గతేడాది జులైలో కూడా రూ.1000 కోట్ల విలువైన ఇష్యూలను అదానీ ఎంటర్‌ప్రైజెస్ జారీ చేసింది. అప్పట్లో తొలి మూడు గంటల్లోనే పూర్తిగా సబ్‌స్క్రైబ్ అవ్వడం గమనార్హం. తాజా ఎన్‌సీడీల జారీ ద్వారా వచ్చే నిధుల్లో 75 శాతం రుణాల చెల్లింపులకు, మిగిలినది సాధారణ కార్పొరేట్ అవసరాలకు కంపెనీ వినియోగించనుంది. ఈ ఎన్‌సీడీలు 24, 36, 60 నెలల వ్యవధితో తీసుకొచ్చారు. త్రైమాసికానికి, ఏటా, ఏక మొత్తంలో వడ్డీ చెల్లింపు ఆప్షన్లతో తీసుకొచ్చారు.

# సోషల్ మీడియాకు కొత్త నిర్వచనం

VREELS
Human Connections with Privacy at Heart

డిజిటల్ మీడియా రంగం వేగంగా మారుతున్న ఈ కాలంలో ప్రకటనలపై ఆధారపడే సంప్రదాయ సోషల్ మీడియా వేదికలకు భిన్నంగా Vreels (www.vreels.com) యూజర్ గోప్యత, పారదర్శకత, సమర్థమైన కమ్యూనిటీ ఇంటరాక్షన్‌ను ప్రాధాన్యమిస్తూ ముందుకొస్తోంది. గోప్యతే ప్రధానంగా రూపొందిన ఈ సోషల్ ఎకోసిస్టమ్‌లో సృజన, సంభాషణ, వాణిజ్యం అన్నీ సమతుల్యంగా ఉంటాయి. యూజర్ డేటా దుర్వినియోగం, స్పష్టతలేని అల్గోరిథమ్స్, కొద్ది మందికే పరిమితమైన ఆదాయ అవకాశాలపై పెరుగుతున్న ఆందోళనలకు ఇది ప్రత్యామ్నాయంగా నిలుస్తోంది.

### కమ్యూనిటీతో కలిసి రూపుదిద్దుకున్న వేదిక

Vreels ప్రత్యేకత ఏమిటంటే ఇది యూజర్ల కోసం మాత్రమే కాకుండా, యూజర్లతో కలిసి నిర్మిస్తున్న వేదిక. మీటప్‌లు, ఓపెన్ ఫోరమ్‌ల ద్వారా కంటెంట్ క్రియేటర్లను, యూజర్లను నేరుగా కలుసుకుంటూ, వారి అవసరాలు, అభిప్రాయాలను తెలుసుకుని ఫీచర్లను అభివృద్ధి చేస్తోంది. ప్రతిభకు సమాన ప్రాధాన్యం, వ్యక్తీకరణ స్వేచ్ఛ, నైతిక ఆదాయ విధానం, యూజర్ నియంత్రణ వంటి అంశాలే ఈ వేదిక అభివృద్ధికి దిశానిర్దేశకాలు. అల్గోరిథమ్ ప్రయోజనాలకన్నా, కమ్యూనిటీ అవసరాలే ఇక్కడ ప్రధానంగా పరిగణిస్తారు.

కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో ఉన్న అపారమైన సృజనాత్మక ప్రతిభను వెలికి తీసేందుకు Vreels ప్రత్యేకంగా దృష్టి సారిస్తోంది. క్యాంపస్ స్థాయిలో నిర్వహిస్తున్న కంటెంట్ కార్యక్రమాలు విద్యార్థులను సురక్షిత వాతావరణంలో తమ ప్రతిభను ప్రదర్శించేందుకు ప్రోత్సహిస్తున్నాయి. విద్యా సంస్థను వెరిఫై చేసిన యూజర్లు ఇతర కళాశాలల విద్యార్థులతో కనెక్ట్ అవుతూ, దీర్ఘకాలిక సామాజిక, వృత్తిపరమైన నెట్‌వర్క్‌లను నిర్మించుకోగలరు. గోప్యతా రక్షణలు, కంటెంట్ నియంత్రణలు యువతలోని సందేహాలను తొలగించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి.

ప్రారంభ దశ నుంచే న్యాయమైన ఆదాయ అవకాశం సోషల్ మీడియా రంగంలో అరుదైన అడుగు వేస్తూ Vreels ఒక స్పష్టమైన మైలురాయి ఆధారిత ఆదాయ విధానాన్ని ప్రవేశపెట్టింది. ప్రస్తుతం అమలులో ఉన్న విధానం ప్రకారం: ప్రతి 10,000 ఫాలోవర్లకు ₹10,000 చెల్లింపు. గరిష్ఠ ఆదాయ పరిమితి లేదు (ప్రోగ్రామ్ అమలులో ఉన్నంత వరకు). పెద్ద ఇన్‌ఫ్లుయెన్సర్‌గా మారక ముందే, యూజర్ల శ్రమకు విలువ ఇస్తూ, ప్రారంభ దశ నుంచే ఆర్థిక ప్రోత్సాహం ఇవ్వడం ఈ విధానం ప్రత్యేకత. 2026 తొలి త్రైమాసికంలో Vreels Shop ప్రారంభం కానుంది. ఈ ఫీచర్ ద్వారా చిన్న వ్యాపారాలు, కొత్త బ్రాండ్లు యూజర్లతో నేరుగా కనెక్ట్ కావొచ్చు. ప్రస్తుతం వెండర్ రిజిస్ట్రేషన్లు కొనసాగుతున్నాయి. పూర్తి వివరాలు త్వరలో ప్రకటించనున్నారు. ఇది క్రియేటర్లు, వ్యాపారులు, బ్రాండ్లకు కొత్త ఆదాయ మార్గాలను తెరవనుంది.

Vreelsలోని ప్రత్యేకమైన ఫీచర్ Memory Capsule మీరు ఎంచుకున్న ఫొటోలు, వీడియోలు లేదా సందేశాలను, నిర్ణయించిన సమయానికి, ఎంపిక చేసిన వ్యక్తికే షేర్ చేసే అవకాశం ఇస్తుంది. ఇది పబ్లిక్ షేరింగ్‌కు భిన్నంగా, వ్యక్తిగత భావోద్వేగాలకు విలువ ఇస్తుంది. PixPouch ఫీచర్ ద్వారా యూజర్లు తమ విజువల్ జ్ఞాపకాలను సక్రమంగా భద్రపరచుకుని, కావాలనుకున్నప్పుడే ఎంపిక చేసిన వారికి షేర్ చేయవచ్చు.

### ఒకే యాప్‌లో సంపూర్ణ అనుభవం

**రియల్‌టైమ్ చాట్**
**వాయిస్ & వీడియో కాల్స్**
**అన్నీ అందిస్తూ, యూజర్లు యాప్‌ల మధ్య మారాల్సిన అవసరాన్ని తొలగిస్తోంది.**

**గోప్యతే పునాది**

ప్రకటనల ఆదాయంపై ఆధారపడే వేదికలతో పోలిస్తే Vreels గోప్యత, డేటా భద్రతను తన మౌలిక నిర్మాణంలోనే సుస్థిరంగా ఏర్పాటు చేసింది. యూజర్ల కంటెంట్, పరస్పర చర్యలపై పూర్తి నియంత్రణ యూజర్లకే ఉంటుంది.

### ప్రపంచ దృష్టికోణం

అమెరికా ఆవిష్కరణా దృక్పథం, భారతీయ ఇంజనీరింగ్ ప్రతిభ కలయికతో రూపొందిన Vreels, అంతర్జాతీయ స్థాయిలో విస్తరించేందుకు సిద్ధంగా ఉంది. ఇప్పటికే అనేక టెక్నాలజీ పేటెంట్లు దాఖలయ్యాయి. ప్రాంతీయ భాషలకు కూడా నిరంతరం విస్తరిస్తోంది.

క్రియేటర్ అయినా, షాపర్ అయినా, డిజిటల్ ప్రేమికుడైనా మీకు కావలసిన అన్ని అనుభవాలు Vreels ఒక్కే వేదికలో అందిస్తుంది.

ఇప్పుడే ప్రయత్నించండి.

## చదువుతుండగానే ఆన్‌లైన్‌లో సంపాదన



విద్యార్థులు తమ చదువుకు ఆటంకం కలగకుండా ఖాళీ సమయంలో ఆన్‌లైన్‌లో డబ్బు సంపాదించేందుకు ప్రస్తుతం అనేక అవకాశాలు అందుబాటులో ఉన్నాయి. ఈ డిజిటల్ ప్రపంచంలో ఆసక్తికి తోడు కొన్ని ప్రత్యేక నైపుణ్యాలు తోడైతే సంపాదనా మార్గాలకు కొదవ లేదు. ఎలాంటి పెట్టుబడి లేకుండానే డబ్బులు సంపాదించేందుకు ఉన్న కొన్ని మార్గాలివిగో!

మీకు మ్యాథ్స్, సైన్స్, ఇంగ్లిష్ వంటి సబ్జెక్టుల్లో మంచి పట్టు ఉందా? అయితే, పాఠశాల విద్యార్థులకు ఆయా సబ్జెక్టులను ఆన్‌లైన్‌లో బోధించే మార్గాన్ని ఎంచుకోవచ్చు. ఆన్‌లైన్ ట్యూటరింగ్ ద్వారా పార్ట్‌టైంగా పనిచేసి డబ్బులు సంపాదించే అవకాశం ఉంటుంది. బోధించే గంటలను బట్టి డబ్బులు తీసుకోవచ్చు. మీలో ఏదో ఒక నైపుణ్యం ఉంటే ఫ్రీలాన్సింగ్ ఓ మంచి ఆప్షన్. కంటెంట్ రైటింగ్, గ్రాఫిక్ డిజైనింగ్ ద్వారా లోగోలు, పోస్టర్లను రూపొందించడం, కోడింగ్ రాయడం, వీడియో ఎడిటింగ్, డేటా ఎంట్రీ వంటి నైపుణ్యాలుంటే వాటి ద్వారా డబ్బులు సంపాదించే మార్గాలు ఉన్నాయి. ఇందుకోసం వంటి వేదికలను పరిశీలించవచ్చు. మీ ఆసక్తిని బట్టి ఏదైనా అంశం (ఉదా: టెక్నాలజీ, వంటలు, విద్య, ట్రావెల్ తదితరాలు)పై ప్రత్యేకంగా వీడియోలు చేసి యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాల్లో షేర్ చేయడం ద్వారా డబ్బులు సంపాదించే అవకాశాలు ఉన్నాయి. మీరు పోస్టు చేసే వీడియోలకు వచ్చే వ్యూస్, షేరింగ్ ఆధారంగా వీటికి కొంత మొత్తం వస్తుంది. కొందరికి ఏదైనా అంశంపై ఆర్టికల్స్ రాయడమంటే ఇష్టం. అలాంటివారు పలువురు క్లయింట్ల కోసం వ్యాసాలు రాయడం, బ్లాగ్‌లు లేదా వెబ్‌సైట్‌కు కంటెంట్‌ని రాయడం వంటి మార్గాలను చూడొచ్చు. చిన్న చిన్న వ్యాపారాలు చేసేవారు, కంటెంట్ క్రియేటర్లతో మాట్లాడి వారికి సంబంధించిన సోషల్ మీడియా ఖాతాలను నిర్వహించే పద్ధతిని కూడా పార్ట్‌టైం జాబ్‌గా ఎంచుకోవచ్చు. ఇది కూడా ఆన్‌లైన్‌లో డబ్బు సంపాదించే మార్గమే. విద్యార్థులు తమ హ్యాండ్‌రైటింగ్ లేదా డిజిటల్ స్టడీ నోట్సును ఆన్‌లైన్ వేదికలపై విక్రయించడం ద్వారా కూడా డబ్బులు సంపాదించే అవకాశం ఉంటుంది. అలాగే, ఆన్‌లైన్ డేటా ఎంట్రీ సంబంధిత వర్క్‌ని కూడా ఎంచుకోవచ్చు. దీనికి ప్రత్యేక నైపుణ్యాలేమీ అవసరంలేదు.



## నష్టాల్లో ముగిసిన సూచీలు..

### రిలయన్స్ 4%, ట్రెంట్ 8% డౌన్

**ముంబయి:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా రెండో రోజూ నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలున్నా.. అమెరికా నుంచి కొత్త టారిఫ్ భయాలు మన మార్కెట్లను వెంటాడాయి. ప్రధాన షేర్లయిన రిలయన్స్, ట్రెంట్‌లో అమ్మకాలు సూచీలపై ఒత్తిడి పెంచాయి. ఆంక్షల వేళ రష్యా చమురును రిలయన్స్ దిగుమతి చేసుకుంటోందంటూ వచ్చిన కథనాలతో కంపెనీ షేర్లు ఒత్తిడికి లోనయ్యాయి. ఈ వార్తలు అవాస్తవం అంటూ సంస్థ ఖండించినప్పటికీ.. కంపెనీ షేర్లు ఇంట్రాడేలో 5 శాతం మేర నష్టపోయాయి. చివరికి 4.39 శాతం నష్టంతో 1508.90 వద్ద ముగిశాయి. క్యూ3 ఆదాయ అంచనాలు అందుకోవడంలో విఫలమైన నేపథ్యంలో ట్రెంట్ షేర్లు 8.46 శాతం నష్టపోయి రూ.4055 వద్ద ముగిశాయి. సెన్సెక్స్ ఉదయం 85,331.14 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 85,439.62) నష్టాల్లో ప్రారంభమైంది. రోజంతా నష్టాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 84,900 వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 376.29 పాయింట్ల నష్టంతో 85,063.34 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 71.60 పాయింట్ల నష్టంతో 26,178.79 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 90.16గా ఉంది. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 61.84 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 4,449 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

## ఎల్ఐసీ నుంచి జీవన్ ఉత్సవ్ సింగిల్ ప్రీమియం ప్లాన్




ప్రభుత్వరంగ జీవిత బీమా సంస్థ ఎల్ఐసీ జీవన్ ఉత్సవ్ పేరిట సింగిల్ ప్రీమియం ప్లాన్‌ను ప్రకటించింది. జనవరి 12 నుంచి దీని విక్రయాలు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు స్టాక్ ఎక్స్ఛేంజీలకు మంగళవారం సమాచారం ఇచ్చింది. నాన్ పార్టిసిపేటింగ్, నాన్‌లింక్డ్, ఇండివిడ్యువల్, సేవింగ్స్, పూర్తి జీవితకాలానికి బీమా అందించే ప్లాన్ ఇది. ప్రీమియం, ఇతర వివరాలు వెల్లడించలేదు. జీవన్ ఉత్సవ్ పేరిట రెండేళ్ల క్రితం ఓ పాలసీని ఎల్ఐసీ తీసుకొచ్చింది. దానికే మార్పులు చేసి సింగిల్ ప్రీమియంగా తీసుకొచ్చే అవకాశం ఉంది. ఒకసారి పాలసీని కొనుగోలు చేస్తే జీవితాంతం ఆదాయం పొందొచ్చన్నమాట. మరోవైపు లాప్స్ అయిన పాలసీలను పునరుద్ధరించుకునే అవకాశం కల్పిస్తూ ప్రత్యేక పునరుద్ధరణ కార్యక్రమాన్ని ఎల్ఐసీ చేపట్టింది. ప్రీమియం చెల్లింపుల గడువు దాటి, కాలవ్యవధి పూర్తికాని పాలసీలను ఈ కార్యక్రమంలో భాగంగా పునరుద్ధరించుకోవచ్చు. జనవరి 1 నుంచి మార్చి 2 వరకు ఈ సదుపాయం అందుబాటులో ఉంటుంది. ఇందులోభాగంగా ఆలస్య రుసుము విషయంలోనూ రాయితీ ఇస్తున్నట్లు ఎల్ఐసీ ప్రకటించింది. నాన్ లింక్డ్ ఇన్సూరెన్స్ ప్లాన్లపై గరిష్ఠంగా 30 శాతం (రూ.5వేల వరకు), మైక్రో ఇన్సూరెన్స్ ప్లాన్లపై నూరు శాతం రాయితీ ఇస్తున్నట్లు తెలిపింది. ప్రీమియం చెల్లింపులు నిలిచిపోయి ఐదేళ్లు లేదా అంతకంటే తక్కువ సమయం ఉన్న పాలసీలను మాత్రమే పునరుద్ధరించుకోవచ్చని ఎల్ఐసీ స్పష్టం చేసింది.

# 108 MP కెమెరాతో రెడ్‌మీ నోట్ 15

చైనాకు చెందిన ప్రముఖ మొబైల్ తయారీ కంపెనీ షావోమీ అనుబంధ రెడ్‌మీ కొత్త ఏడాదిలో రెండు కొత్త డివైజులను దేశీయ మార్కెట్‌లోకి లాంచ్ చేసింది. మిడ్ రేంజ్ సెగ్మెంట్‌లో రెడ్‌మీ నోట్ 15ని తీసుకొచ్చింది. రెడ్‌మీ నోట్ 14కి కొనసాగింపుగా 108 మెగా పిక్సెల్ కెమెరాతో దీన్ని లాంచ్ చేసింది. అలాగే, రెడ్‌మీ ప్యాడ్ 2 ప్రోను విడుదల చేసింది. దిల్లీలో జరిగిన ఈవెంట్‌లో వీటి వివరాలు వెల్లడించింది.

### రెడ్‌మీ నోట్ 15 వివరాలు

రెడ్‌మీ నోట్ 15 5జీ ఆండ్రాయిడ్ 15 ఆధారిత హైపర్ ఓఎస్2తో లాంచ్ చేసింది. ఈ ఫోన్‌కు నాలుగేళ్ల పాటు ఓఎస్ అప్‌డేట్స్, ఆరేళ్ల పాటు సెక్యూరిటీ అప్‌డేట్స్ ఇస్తామని కంపెనీ ప్రకటించింది. ఆండ్రాయిడ్ 16తో కూడిన హైపర్ ఓఎస్ 3 అప్‌డేట్‌ను త్వరలోనే విడుదల చేస్తామని కంపెనీ ప్రకటించింది. ఈ ఫోన్ 6.77 అంగుళాల అమోలెడ్ డిస్‌ప్లే, 120Hz రిఫ్రెష్ రేటుతో వస్తోంది. 3200 నిట్స్ పీక్ బ్రైట్‌నెస్‌తో తీసుకొచ్చారు. కార్నింగ్ గొరిల్లా గ్లాస్ 7ఐ ప్రొటెక్షన్‌తో వస్తోంది. స్నాప్‌డ్రాగన్ 6 జెన్ 3 ప్రాసెసర్‌ను అమర్చారు. ఇందులో 108 ఎంపీ ప్రధాన కెమెరా ఉంది. 8 ఎంపీ అల్ట్రావైడ్ యాంగిల్ కెమెరా ఇచ్చారు. 20 ఎంపీ ఫ్రంట్ కెమెరా ఉన్నాయి. ఐపీ65తో కూడిన డస్ట్, వాటర్ రెసిస్టెన్స్ సదుపాయం ఉంది. ఏఐ ఫేస్ అన్‌లాక్, ఇన్‌డిస్‌ప్లే ఫింగర్ ప్రింట్ సెన్సర్ ఉన్నాయి. 5,520 ఎంఏహెచ్ బ్యాటరీ, 45W ఫాస్ట్ ఛార్జింగ్‌తో వస్తోంది. 18W రివర్స్ ఛార్జింగ్ సదుపాయం కూడా ఉంది.




ధర విషయానికొస్తే.. ఈ ఫోన్ రెండు వేరియంట్లలో లభిస్తుంది. 8జీబీ+ 128జీబీ స్టోరేజీ కలిగిన ఫోన్ ధర రూ.21,999గా కంపెనీ నిర్ణయించింది. బ్యాంక్ ఆఫర్‌తో రూ.19,999కు కొనుగోలు చేయొచ్చు. 256 జీబీ వేరియంట్‌ను బ్యాంక్ ఆఫర్‌తో రూ.21,999కు కొనుగోలు చేయొచ్చు. యాక్సిస్ బ్యాంక్, ఐసీఐసీఐ, ఎస్‌బీఐ కార్డుదారులు రూ.3వేలు వరకు డిస్కౌంట్ పొందొచ్చు. 2 నెలల పాటు యూట్యూబ్ ప్రీమియం, 3 నెలల పాటు స్పాటిఫై, 6 నెలల పాటు గూగుల్ వన్ సదుపాయాన్ని ఉచితంగా అందిస్తున్నారు. జనవరి 9 నుంచి కొనుగోళ్లు ప్రారంభమవుతాయి.

### 12000 ఎంఏహెచ్ బ్యాటరీతో ప్యాడ్ 2 ప్రో

రెడ్‌మీ నోట్ 15తో పాటు రెడ్‌మీ ప్యాడ్ 2 ప్రోను కూడా కంపెనీ లాంచ్ చేసింది. 12.10 అంగుళాల డిస్‌ప్లే కలిగిన ఈ ప్యాడ్‌లో స్నాప్‌డ్రాగన్ 7ఎస్ జన్4 ప్రాసెసర్ అమర్చారు. ముందూ వెనుక 8+8 ఎంపీ కెమెరాలు ఇచ్చారు. 12000 ఎంఏహెచ్ బ్యాటరీ ఉంది. ఇది రెండు వేరియంట్లలో లభిస్తుంది. 8జీబీ+ 128జీబీ స్టోరేజీతో కూడిన వైఫై ఓన్లీ వేరియంట్ ధర రూ.22,999గా కంపెనీ నిర్ణయించింది. ఇదే స్టోరేజీతో వైఫై+ 5జీ కనెక్టివిటీ కలిగిన ప్యాడ్ ధరను రూ.25,999గా పేర్కొంది. 256జీబీ స్టోరేజీ కలిగిన వైఫై+ 5జీ మోడల్ ధరను రూ.27,999గా తెలిపింది. యాక్సిస్ బ్యాంక్, ఎస్‌బీఐ, ఐసీఐసీఐ బ్యాంక్ కార్డులతో కొనుగోళ్లపై రూ.2వేలు డిస్కౌంట్ పొందొచ్చు. జనవరి 12 నుంచి కొనుగోళ్లు ప్రారంభమవుతాయి.



# ఫామ్ కోసం కోహ్లీ గట్టిగా పోరాడాల్సింది

## భారత మాజీ క్రికెటర్, కామెంటేటర్ సంజయ్ మంజ్రేకర్



టీమ్?ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్ నుంచి వైదొలగడంపై భారత మాజీ క్రికెటర్, కామెంటేటర్ సంజయ్ మంజ్రేకర్ నిరాశ, విచారం వ్యక్తం చేశాడు. కింగ్ కోహ్లీ రెడ్ బాల్ ్ెరీర్?కు ముందుగానే ముగింపు పలకడానికి బదులుగా, తన ఫామ్?ను తిరిగి పొందడానికి మరింత గట్టిగా పోరాడాల్సిందని అభిప్రాయపడ్డాడు. ఫ్యాబ్ ఫోర్?లోని జో రూట్, స్టీవ్ స్మిత్, కేన్ విలియమ్సన్ వంటి బ్యాటర్లు టెస్టుల్లో రాణిస్తున్న సమయంలో కోహ్లీ ఆ ఫార్మాట్?కు దూరం కావడం బాధగా ఉందన్నాడు. ఈ మేరకు టెస్టు క్రికెట్?కు విరాట్ కోహ్లీ గుడ్ బై చెప్పడం గురించి తన అభిప్రాయాలను తెలియజేస్తూ ఇన్?స్టాలో సంజయ్ మంజ్రేకర్ ఓ వీడియోను షేర్ చేశారు. టెస్టు క్రికెట్?లో ఇంగ్లాండ్ ప్లేయర్ జో రూట్ రోజురోజుకు సరికొత్త శిఖరాలు అందుకుంటున్నాడని సంజయ్ మంజ్రేకర్ తెలిపాడు. ఈ నేపథ్యంలో తన మనసు మాత్రం విరాట్ కోహ్లీ వెంటే పరుగులు తీస్తోందన్నాడు. విరాట్ చాలా ముందుగానే టెస్టులకు గుడ్ బై చెప్పాడని అన్నాడు. రిటైర్ అవ్వడానికి ఐదేళ్ల ముందు నుంచి అతడు సరైన ఫామ్ లేక ఇబ్బంది పడ్డాడని గుర్తు చేసుకున్నాడు. అయినా సరే పట్టువీడకుండా ఆడాడని, గత ఐదేళ్లలో విరాట్ కోహ్లీ బ్యాటింగ్ యావరేజ్ 31గా ఉందని వెల్లడిరచాడు. అలాంటపుడు తన లోపాలు సరిచేసుకుని ముందుకు సాగాల్సిందిపోయి టెస్టు క్రికెట్ నుంచి రిటైర్ కావడం దురదృష్టకరమన్నాడు. జో రూట్, స్టీవ్ స్మిత్, కేన్ విలియమ్సన్ టెస్టు క్రికెట్ లో మరింత గొప్పగా పేరు తెచ్చుకుంటూ ఉంటే కోహ్లీ మాత్రం ఇలా చేయడం విచారకరమని పేర్కొన్నాడు. టాప్ ఆర్డర్ బ్యాటర్‌కు ఎంతో సులువైన వన్డే ఫార్మాట్లో మాత్రం విరాట్ కొనసాగుతున్నాడని, ఆ నిర్ణయం తనను తీవ్రంగా నిరాశపర్చిందని సంజయ్ మంజ్రేకర్ తెలిపాడు. ్విరాట్ కోహ్లీ అన్ని ఫార్మాట్లకు రిటైర్మెంట్ ప్రకటిస్తే బాగుండేది. కానీ అతడు టాప్ ఆర్డర్ బ్యాటర్‌కు ఎంతో సులువైన వన్డేలలో మాత్రం కొనసాగాలనే నిర్ణయించుకున్నాడు. ఈ నిర్ణయం నన్ను నిరాశకు గురిచేసింది. టెస్టు, టీ20 క్రికెట్ ఈ రెండు బ్యాటర్?కు భిన్నమైన సవాళ్లను ఇస్తాయి. టెస్టు క్రికెట్ ఓ ఆటగాడిని ఎల్లప్పుడూ పరీక్షస్తుంటుంది. కానీ కోహ్లీ దానినే వదిలేయడం గమనార్హం. బాగా ఫిట్ గా ఉండి కూడా ఇంకొన్నాళ్లు పోరాడకుండా కోహ్లీ టెస్టు ఫార్మాట్ ను వదిలిలేశాడు. ఒకవేళ కోహ్లీని ఒక సిరీస్ నుంచి తప్పిస్తే ఫస్ట్ క్లాస్ క్రికెట్ ఆడాల్సింది. ఆ తర్వాత మళ్లీ టెస్టుల్లోకి రీఎంట్రీ ఇవ్వడానికి ప్రయత్నించాల్సింది.్ె అని సంజయ్ మంజ్రేకర్ అభిప్రాయపడ్డాడు. ఇటీవలే టీమ్ఇండియా మాజీ ఆటగాడు నవ్‌జ్యోత్ సింగ్ సిద్ధూ సైతం ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశాడు. దేవుడు తనకు వరం ప్రసాదించి ఏదైనా కోరుకోమంటే కోహ్లీ తన రిటైర్మెంట్ ను వెనక్కి తీసుకోని టెస్టు క్రికెట్ ఆడేలా చేయమని అడుగుతానని చెప్పాడు. 1.5 బిలియన్ల జనాభా ఉన్న దేశానికి ఇంతకంటే ఆనందాన్ని ఏదీ ఇవ్వదన్నాడు. 20 ఏళ్ల యువకుడిలా విరాట్ ఫిట్ నెస్ ఉందని, అతడు 24 క్యారెట్ల గోల్డ్ అని కొనియాడాడు. ఈ మేరకు ఇన్?స్టా పోస్టులో రాసుకొచ్చాడు.ప్రస్తుతం కింగ్ కోహ్లీ వన్డే ఫార్మాట్?లో మాత్రమే కొనసాగుతున్నాడు. టీ20, టెస్టు ఫార్మాట్లకు గుడ్ బై చెప్పేశాడు. కోహ్లీ 123 టెస్టు మ్యాచ్ లలో (210 ఇన్నింగ్స్ లు) 30 శతకాలు, 31 హాఫ్ సెంచరీలతో 9230 పరుగులు చేశాడు. 2019 చివరి నాటికి కోహ్లీ బ్యాటింగ్ యావరేజ్ 54.97 ఉండగా, రిటైర్మెంట్ అయిననాటికి 46.85కి పడిపోయింది.గత ఐదేళ్లుగా టెస్ట్ క్రికెట్ లో కోహ్లీ పేలవ ఫామ్?తో సతమతమయ్యాడు. 2021 నుంచి విరాట్ తాను ఆడిన 39 టెస్టు మ్యాచ్ లలో (69 ఇన్నింగ్స్ లు) 30.72 సగటుతో 2028 పరుగులు చేశాడు. ఇందులో మూడు సెంచరీలు, తొమ్మిది అర్ధ సెంచరీలు ఉన్నాయి. బౌలర్లు ఆఫ్ స్టంప్?కు వెలుపల బంతులు వేసి కోహ్లీ బలహీనతను ఉపయోగించుకుని ఎక్కువసార్లు ఔట్ చేశారు. గత ఐదేళ్లలో కోహ్లీని ఎక్కువ సార్లు (5) ఆసీస్ పేసర్ స్కాట్ బోలాండ్ ఔట్ చేశాడు. ఆస్ట్రేలియాతో జరిగిన తన చివరి సిరీస్‌లో కోహ్లీ తొమ్మిది ఇన్నింగ్స్‌లలో కేవలం 190 పరుగులు మాత్రమే చేశాడు.




# బీసీసీఐకి నష్టమా లేక ఐసీసీకి నష్టమా?

టీ20 వరల్డ్ కప్ 2026లో తమ మ్యాచ్ లను భారత్‌కు వెలుపల నిర్వహించాలని బంగ్లాదేశ్ కోరుకుంటోంది. భద్రతా కారణాలను చూపుతూ బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు తమ జట్టును భారత్‌కు పంపడానికి నిరాకరించింది. పాకిస్థాన్ మ్యాచ్ లు ఇప్పటికే శ్రీలంకలో జరగనున్నాయి. ఇప్పుడు బంగ్లాదేశ్ మ్యాచ్ లు కూడా అతిథ్య దేశమైన భారత్‌లో జరగకపోతే, బీసీసీఐకి ఏదైనా నష్టం జరుగుతుందా? ముందుగా, టీ20 వరల్డ్ కప్ 2026 అనేది ఒక ఐసీసీ ఈవెంట్ అని అర్థం చేసుకోవడం ముఖ్యం. అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ నిర్వహించే ఈవెంట్ లో టిక్కెట్లు, స్పాన్సర్‌షిప్, బ్రాడ్‌కాస్ట్ నుంచి వచ్చే ఆదాయం నేరుగా బీసీసీఐకి వెళ్లదు, అది వరల్డ్ కప్ అతిథ్య దేశమైనప్పటికీ. ఈవెంట్ నుంచి వచ్చే ఆదాయాన్ని ఐసీసీ బిజినెస్ కార్పొరేషన్ చూసుకుంటుంది. అతిథ్య బోర్డు, అంటే బీసీసీఐ పాత్ర టీ20 వరల్డ్ కప్ నిర్వహణ, కార్యకలాపాల వరకు మాత్రమే పరిమితం అవుతుంది. టీ20 వరల్డ్ కప్ 2026 ద్వారా బీసీసీఐ ఆదాయం మ్యాచ్ డే సర్ప్లస్, స్పాన్సర్‌షిప్ నుంచి వస్తుంది. అందువల్ల, బంగ్లాదేశ్ మ్యాచ్ లను భారత్‌కు వెలుపల షిఫ్ట్ చేస్తే, బీసీసీఐ ఆదాయంపై పెద్దగా ప్రభావం ఉండదు. బీసీసీఐకి నష్టం జరిగినా, అది మ్యాచ్ డేఎకనామిక్స్‌కు మాత్రమే పరిమితం అవుతుంది. టీ20 వరల్డ్ కప్ షెడ్యూల్ ఇప్పటికే విడుదలైనందున, ఆటగాళ్లు, కోచింగ్, ఇతర సహాయక సిబ్బందితో సహా ఇతర అధికారుల బస, విమాన బుకింగ్‌లు ముందే జరుగుతాయి. ప్రస్తుత షెడ్యూల్ ప్రకారం బంగ్లాదేశ్ మ్యాచ్ లు కోల్‌కతా, ముంబైలో జరగాల్సి ఉంది. ఇప్పుడు బంగ్లాదేశ్ మ్యాచ్ లు షిఫ్ట్ అయితే, అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం ఆటగాళ్లు, ఇతర సిబ్బందికి హోటల్ బుకింగ్, విమాన ప్రయాణం వంటి ఖర్చులను ఐసీసీ భరిస్తుంది. అందువల్ల, బంగ్లాదేశ్ మ్యాచ్ లు భారత్‌కు వెలుపల షిఫ్ట్ అయితే, వారితో ఆడే జట్ల ఆటగాళ్లు కూడా వేరే వేదికలకు ప్రయాణించాల్సి ఉంటుంది. దీనివల్ల కొంతవరకు ఐసీసీ ఖర్చు పెరగవచ్చు, కానీ బీసీసీఐ లేదా ఆ దేశ క్రికెట్ బోర్డుకు కాదు. టీ20 వరల్డ్ కప్ 2026 ప్రస్తుత షెడ్యూల్ ప్రకారం, బంగ్లాదేశ్ గ్రూప్ జలో ఇంగ్లాండ్, ఇటలీ, నేపాల్, వెస్టిండీస్‌తో ఉంది. బంగ్లాదేశ్ తన మొదటి మ్యాచ్‌ను ఫిబ్రవరి 7న వెస్టిండీస్‌తో ఆడనుంది.

# గిల్, సూర్య, జైస్వాల్ అట్టర్ ఫ్లాప్!

ప్రతిష్ఠాత్మక విజయ్ హాజరే ట్రోఫీ 2025 టోర్నీఅబశ్రీశ్రీలో బరిలోకి దిగిన భారత వన్డే ్ెప్టెన్ శుభ్‌మన్ గిల్, టీ20 సారథి సూర్యకుమార్ యాదవ్, ఓపెనర్ యశస్వి జైస్వాల్ తీవ్రంగా నిరాశపర్చారు. మంగళవారం జరిగిన ఐదో రౌండ్ విజయ్ హజారే ట్రోఫీ మ్యాచ్‌ల్లో పంజాబ్ తరఫున బరిలోకి దిగిన శుభ్‌మన్ గిల్.. 12 బంతుల్లో 11 పరుగులే చేసి వెనుదిరిగాడు. గోవాతో జైపూర్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ తరఫున బరిలోకి దిగిన శుభ్‌మన్ గిల్.. తీవ్రంగా నిరాశపరిచాడు. న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్‌కు ముందు అతని వైఫల్యం ఆందోళన కలిగిస్తోంది. వెస్టిండీస్‌తో టెస్ట్ సిరీస్ అనంతరం శుభ్‌మన్ గిల్ ఒక్క చెప్పుకోదగ్గ ఇన్నింగ్స్ ఆడలేదు. సౌతాఫ్రికాతో టెస్ట్ సిరీస్‌లో మెడనొప్పికి గురైన అతను.., టీ20తో పాటు వన్డే సిరీస్‌కు దూరమయ్యాడు. విజయ్ హజారేతోనే రీఎంట్రీ ఇచ్చిన గిల్ తీవ్రంగా నిరాశపర్చాడు.హిమాచల్ ప్రదేశ్‌తో జైపూర్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో ముంబై తరఫున బరిలోకి దిగిన యశస్వి జైస్వాల్(15), సూర్యకుమార్ యాదవ్(24) విఫలమయ్యారు. గాయం తర్వాత బరిలోకి దిగిన శ్రేయస్ అయ్యర్(82) మాత్రం టీ20 తరహా బ్యాటింగ్‌తో చెలరేగాడు. ఈ మ్యాచ్‌లో ముంబైకి సారథ్యం వహించిన అయ్యర్.. నాలుగో స్థానంలో బ్యాటింగ్ వచ్చి టీ20 తరహాలో ఆడాడు. 53 బంతుల్లో 10 ఫోర్లు, 3 సిక్స్‌లతో 82 పరుగులతో రాణించాడు. క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగి తృటిలో సెంచరీ చేసే అవకాశాన్ని చేజార్చుకున్నాడు.

# దుమ్మురేపిన శ్రేయస్ అయ్యర్..

టీమిండియా వన్డే వైస్ ్ెప్టెన్ శ్రేయస్ అయ్యర్ దుమ్మురేపాడు. ప్రాణాంతక గాయం తర్వాత బరిలోకి దిగిన తొలి మ్యాచ్‌లోనే విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగాడు. ప్రతిష్ఠాత్మక దేశవాళీ వన్డే టోర్నీ విజయ్ హజారే ట్రోఫీ , ఎలైట్ గ్రూప్-సీలో భాగంగా జైపూర్ వేదికగా హిమాచల్ ప్రదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో శ్రేయస్ అయ్యర్ ముంబై తరఫున బరిలోకి దిగాడు. ఈ మ్యాచ్‌లో ముంబైకి సారథ్యం వహిస్తున్న అయ్యర్.. నాలుగో స్థానంలో బ్యాటింగ్ వచ్చి టీ20 తరహాలో ఆడాడు. 53 బంతుల్లో 10 ఫోర్లు, 3 సిక్స్‌లతో 82 పరుగులతో రాణించాడు. క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగి తృటిలో సెంచరీ చేసే అవకాశాన్ని చేజార్చుకున్నాడు. వర్షం అంతరాయ కలిగించిన ఈ మ్యాచ్‌ను అంపైర్లు 33 ఓవర్లకు కుదించారు. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్ చేసిన ముంబై నిర్ణీత 33 ఓవర్లలో 9 వికెట్లకు 299 పరుగుల భారీ లక్ష్యాన్ని నమోదు చేసింది. అయ్యర్‌తో పాటు ముషీర్ ఖాన్(51 బంతుల్లో 8 ఫోర్లు, 3 సిక్స్‌లతో 73) హాఫ్ సెంచరీతో రాణించాడు. ఈ ప్రదర్శనతో శ్రేయస్ అయ్యర్ ఫిట్‌నెస్‌కు క్లియరెన్స్ లభించనుంది. ఆస్ట్రేలియా పర్యటనలో క్యాచ్ అందుకునే క్రమంలో శ్రేయస్ అయ్యర్ తీవ్రంగా గాయపడిన సంగతి తెలిసిందే. అతని పక్కటెముకల కింద ఉన్న ప్లీహానికి తీవ్ర గాయం కావడం, అంతర్గత రక్త స్రావం కావడంతో అయ్యర్‌ను ఐసీయూకి తరలించి చికిత్స అందించిన సంగతి తెలిసిందే.

# భారీ ఆధిక్యం దిశగా ఆస్ట్రేలియా!

### సిడ్నీ వేదికగా ఇంగ్లండ్ తో ఆఖరి టెస్ట్.. 105 బంతుల్లో ట్రావిస్ హెడ్ సెంచరీ

యాషెస్ సిరీస్‌లో భాగంగా సిడ్నీ వేదికగా జరుగుతున్న ఆఖరి టెస్ట్‌లో ఆస్ట్రేలియా భారీ ఆధిక్యం దిశగా దూసుకెళ్తోంది. ఆస్ట్రేలియా ఓపెనర్ ట్రావిస్ హెడ్(166 బంతుల్లో 24 ఫోర్లు, సిక్స్‌తో 163), ్ెప్టెన్ స్టీవ్ స్మిత్(205 బంతుల్లో 15 ఫోర్లు, సిక్స్‌తో 129 నాటౌట్) భారీ శతకాలతో చెలరేగారు. దాంతో మూడో రోజు ఆట ముగిసే సమయానికి ఆస్ట్రేలియా 124 ఓవర్లలో 7 వికెట్లకు 518 పరుగులు చేసింది. ప్రస్తుతం ఆస్ట్రేలియా 134 పరుగుల ఆధిక్యంలో ఉంది. ఇంగ్లండ్ బౌలర్లలో బ్రైడన్ కార్స్(3/108) మూడు వికెట్లు తీయగా.. బెన్ స్టోక్స్(2/87) రెండు వికెట్లు పడగొట్టాడు. జోష్ టంగ్, జాకోబ్ బెతెల్ తలో వికెట్ తీసారు. 166/2 ఓవర్‌నైట్ స్కోర్‌తో మూడో రోజు ఆటను ప్రారంభించిన ఆస్ట్రేలియాకు ఓవర్‌నైట్ బ్యాటర్ ట్రావిస్ హెడ్, నైట్ వాచ్‌మన్ మైకేల్ నేసర్ అదిరిపోయే ఆరంభాన్ని అందించారు. 105 బంతుల్లో సెంచరీ పూర్తి చేసుకున్న ట్రావిస్ హెడ్.. నేసర్‌తో కలిసి మూడో వికెట్‌కు 72 పరుగులు జోడిరచాడు.నేసర్‌ను కార్స్ ఔట్ చేయగా.. ్ెరీర్‌లో లాస్ట్ టెస్ట్ ఆడుతున్న ఉస్మాన్ ఖవాజా(17) ఫుల్‌టాస్ బాల్‌కు వెనుదిరిగాడు. డబుల్ సెంచరీ దిశగా సాగిన ట్రావిస్ హెడ్‌ను బెతెల్ వికెట్ల ముందు బోల్తా కొట్టించాడు. స్టీవ్ స్మిత్ 166 బంతుల్లో సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఉస్మాన్ ఖవాజా(17), అలెక్స్ క్యారీ(16), కామెరూన్ గ్రీన్(37) విఫలమవ్వగా.. బ్యూ వెబ్‌స్టర్(58 బంతుల్లో 4 ఫోర్లతో 42)తో కలిసి మరో వికెట్ పడకుండా స్మిత్ మూడో రోజు ఆటను ముగించాడు. ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 384 పరుగులకు ఆలౌటైంది. జోరూట్(242 బంతుల్లో 15 ఫోర్లతో 160) భారీ శతకంతో చెలరేగగా.. హ్యారీ బ్రూక్(97 బంతుల్లో 6 ఫోర్లు, సిక్స్‌తో 84) హాఫ్ సెంచరీతో రాణించాడు. ఆస్ట్రేలియా బౌలర్లలో మైకేల్ నేజర్(4/60) నాలుగు వికెట్లు తీయగా.. మిచెల్ స్టార్క్, స్కాట్ బోలాండ్ తలో రెండు వికెట్లు పడగొట్టారు. కామెరూన్ గ్రీన్, మార్నస్ లబుషేన్ చెరో వికెట్ తీసారు.

# 13 సిక్సర్లు 12 ఫోర్లతో అమన్ రావు విశ్వరూపం

హైదరాబాద్ ఓపెనర్ అమన్ రావ్ విజయ్ హజారే ట్రోఫీలో బెంగాల్‌పై డబుల్ సెంచరీ సాధించాడు. ఇన్నింగ్స్ చివరి బంతికి సిక్సర్ కొట్టి తన 200 పరుగులు పూర్తి చేసుకున్నాడు. అమెరికాలో జన్మించిన అమన్ ఇప్పుడు భారత దేశవాళీ క్రికెట్ లో దుమ్ము రేపుతున్నాడు. విజయ్ హజారే ట్రోఫీ ప్రస్తుత ఎడిషన్‌లో గ్రూప్ స్టేజ్ ఆరో రౌండ్‌లో హైదరాబాద్ బెంగాల్‌తో తలపడిరది. సౌరాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో బెంగాల్ టాస్ గెలిచి ముందుగా బౌలింగ్ ఎంచుకుంది. అమన్ రావ్, రాహుల్ సింగ్ హైదరాబాద్‌కు మంచి ఆరంభాన్ని ఇచ్చారు. వీరిద్దరూ మొదటి వికెట్‌కు శతక (104) భాగస్వామ్యం నెలకొల్పారు. రాహుల్ 65 పరుగులు చేసి ఔటయ్యాడు. అమన్ ్ెప్టెన్ తిలక్ వర్మతో కలిసి రెండో వికెట్‌కు 87 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పాడు. 38వ ఓవర్‌లో ఒక పరుగు తీసి 108 బంతుల్లో తన సెంచరీని పూర్తి చేసుకున్నాడు. ఇది అమన్‌కు లిస్ట్ ఏ క్రికెట్ లో మొదటి సెంచరీ. దీనిని పూర్తి చేసిన తర్వాత అతను దూకుడుగా బ్యాటింగ్ చేయడం ప్రారంభించాడు. తదుపరి 100 పరుగులు కేవలం 46 బంతుల్లోనే సాధించాడు. చివరి ఓవర్ నడుస్తున్నప్పుడు, అమన్ తన డబుల్ సెంచరీని పూర్తి చేయలేడేమో అనిపించింది. ఆకాష్‌దీప్ వేసిన చివరి ఓవర్‌లో, చివరి బంతికి ముందు అతను 194 పరుగులతో ఉన్నాడు. అప్పుడు సిక్సర్ కొట్టి తన డబుల్ సెంచరీని పూర్తి చేసుకున్నాడు. అమన్ 154 బంతుల్లో 200 పరుగులు చేశాడు, ఇందులో 13 సిక్సర్లు, 12 ఫోర్లు ఉన్నాయి. అమన్ రావ్ జూన్ 2, 2004న మాడిసన్‌లో జన్మించాడు. మేడిసన్ అమెరికాలోని విస్కాన్సిన్ రాష్ట్రంలో ఒక నగరం. అమన్ I్ూా 2026లో రాజస్థాన్ రాయల్స్ జట్టులో కనిపించనున్నాడు. ఫ్రాంచైజీ అతన్ని ఆక్షన్లో అతని బేస్ ప్రైస్ 30 లక్షల రూపాయలకు కొనుగోలు చేసింది.అమన్ రావ్ క్రికెట్ ్ెరీర్ విషయానికొస్తే, అతను లిస్ట్ ఏలో 3 మ్యాచ్ లలో 252 పరుగులు చేశాడు. 11 ్ి20 మ్యాచ్ లలో 2 అర్ధశతకాలతో సహా 301 పరుగులు చేశాడు.





# మెంటార్‌గా మిథాలీ రాజ్

ఆంధ్రప్రదేశ్ క్రీడా రంగంలో, ముఖ్యంగా క్రికెట్‌లో సంచలన మార్పులు దిశగా అడుగులు పడుతున్నాయి. ప్రపంచ స్థాయి ప్రమాణాలను అందుకునేలా ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అడుగులు వేస్తోంది. విజయవాడ వేదికగా ఏసీఏ నూతన అడ్మినిస్ట్రేషన్ కార్యాలయం ప్రారంభోత్సవం జరిగింది. ఈ వేడుకే మార్పునకు సంకేతాలు ఇచ్చింది. ఏసీఏ అధ్యక్షుడు విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, సెక్రటరీ సానా సతీష్ నేతృత్వంలో ఆంధ్ర క్రికెట్‌ను సమూలంగా ప్రక్షళన చేస్తూ అంతర్జాతీయ స్థాయికి క్రీడాకారులను తీసుకెళ్లేలా ప్రణాళికలను సిద్ధం చేశారు. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ గతేడాది కాలంలో కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి పనులు చేపట్టిందని కేశినేని చిన్ని తెలియజేశారు. కేవలం మాటలకే పరిమితం కాకుండా క్షత్రస్థాయిలో మార్పులు కనిపిస్తున్నాయని చెప్పకొచ్చారు. విశాఖ స్టేడియం పునరుద్ధరణ: ఆంధ్ర గడ్డపై అంతర్జాతీయ క్రికెట్‌కు చిరునామా అయిన విశాఖ స్డేడియాన్ని సరికొత్తగా తీర్చి దిద్దుతున్నారు. స్టేడియంలోని ఛైర్స్‌ను మార్చడంతోపాటు ప్రధాన మైదానం తరహాలోనే బి గ్రౌండ్‌ను కూడా అత్యాధునిక రెస్ట్ రూమ్స్, వసతులు కల్పించబోతున్నారు. మంగళగిరి స్పోర్ట్స్ సెంటర్: మంగళగిరి స్టేడియాన్ని కేవలం క్రికెట్ మైదానంగానే కాకుండా ఒక పూర్తి స్థాయి స్పోర్ట్స్ సెంటర్‌గా మార్చాలని ఏసీఏ ప్రధాన లక్ష్యంగా పెట్టుకుంది. ఇది భవిష్యత్‌లో రాష్ట్ర క్రీడాకారులకు కేంద్ర బిందువుగా మారనుంది. బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీ ఏ స్థాయిలో శిక్షణ అందిస్తోందో, అదే తరహాలో మూలాడును అభివృద్ధి చేయబోతున్నట్టు చిన్ని వెల్లడిరచారు. రాయలసీమ అభివృద్ధి: కడప స్టేడియంలో గతంలో మౌలిక వసతుల కొరత ఉండేదని గుర్తించిన ఏసీఏ అక్కడ క్రీడాకారుల కోసం ప్రత్యేకంగా గదులు నిర్మాణం చేపడుతోంది. ఆంధ్ర క్రికెట్ చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచే నిర్ణయం తీసుకుంది ఏసీఏ, మహిళా క్రికెట్ దిగ్గజం మిథలీరాజ్‌ను ఆంధ్ర మహిళా క్రికెట్ జట్టుకు మెంటార్‌గా నియమించబోతున్నట్టు ఏసీఏ ప్రకటించింది. ఇది రాష్ట్రంలోని మహిళా క్రీడాకారుల్లో నూతన ఉత్సాహాన్ని నింపుతుందనడంలో సందేహం లేదని అంటున్నారు. అంతే కాకుండా ఆంధ్ర రంజీ, సీనియర్ జట్లకు అంతర్జాతీయ కోచింగ్ అనుభవాన్ని అందించేందుకు న్యూజిలాండ్ మాజీ ఆటగాడు ప్రముఖ కోచ్ గ్యారీ స్టీడ్‌ను రంగంలోకి దించుతున్నారు. ఒక విదేశీ కోచ్ నేతృత్వంలో ఆంధ్ర క్రీడాకారులు శిక్షణ పొందడం వల్ల వారి టెక్నిక్ అంతర్జాతీయ స్థాయికి చేరుతుందని భావిస్తున్నారు. ఏసీఏ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా గడిచిన ఏడాది కాలంలో అత్యధిక సంఖ్యలో అంతర్జాతీయ మ్యాల్‌లు నిర్వహించామన్నారు. ఉమెన్ వరల్డ్ కప్ మ్యాచ్‌ల నిర్వహణ ఏసీఏ సమర్థతకు నిదర్శనంగా చెప్పకొచ్చారు. మహిళా క్రీడాకారులను గౌరవించే క్రమంలో స్టేడియం రెండు ప్రధాన ద్వారాలకు మహిళా క్రికెటర్ల పేర్లు పెట్టినట్టు గుర్తు చేశారు. త్వరలోనే రాష్ట్రంలో ఒక ప్రత్యేకమైన మహిళా క్రికెట్ అకాడమీ ఏర్పాటు చేస్తున్నట్టు వెల్లడిరచారు. క్రికెట్ కేవలం నగరాలకే పరిమితం కాకుండా పల్లెటూళ్లకు కూడా విస్తరించాలని ఏసీఏ మరో ప్రోగ్రామ్ చేపట్టనుంది. రూరల్ టాలెంట్ సెర్చ్ పేరుతో కార్యక్రమం చేపట్టనుంది. వారికి ప్రత్యేక కోచింగ్ క్యాంపులు నిర్వహించనున్నారు.

# ప్యారిస్ లే గ్రాండ్ థియేటర్‌లో వారణాసి టీజర్ ప్రదర్శన



రాజమౌళి దర్శకత్వంలో మహేశ్ బాబు హీరోగా రానున్న చిత్రం 'వారణాసి' కోసం ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీ ప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ చిత్రం తాజాగా సరికొత్త రికార్డును తన ఖాతాలో వేసుకుంది. జనవరి 5న ఈ సినిమా టైటిల్ టీజర్‌ను పారిస్‌లోని లే గ్రాండ్ రెక్స్ థియేటర్‌లో ప్రదర్శించారు. ఇంటర్నేషనల్ ఆడియన్స్ నుంచి ఆ వీడియోకు మంచి స్పందన వచ్చింది. ఈ విషయం తెలుపుతూ లే గ్రాండ్ రెక్స్ తన అధికారిక సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టింది. దీంతో అక్కడ ప్రదర్శించిన తొలి భారతీయ సినిమా గ్లింప్స్‌గా 'వారణాసి' రికార్డు నెలకొల్పింది. ఇది ఇండియన్ సినిమాకు గొప్ప గుర్తింపు అని అభిమానులు భావిస్తున్నారు. గతంలో రజనీకాంత్ 'కబాలి', ప్రభాస్ 'బాహుబలి 2', 'సాహో' చిత్రాలను ఈ థియేటర్‌లో ప్రదర్శించారు. అయితే విడుదలకు ముందే భారీ స్థాయిలో గ్లింప్స్ లాంఛ్ ఈవెంట్ జరగడం ఇదే తొలిసారి కావడం విశేషం. యాక్షన్ అడ్వెంచర్ మూవీగా 'వారణాసి' సిద్ధమవుతోంది. ఇందులో మహేశ్‌బాబు 'రుద్ర' పాత్రలో నటిస్తోన్న విషయం తెలిసిందే. ఈ పవర్‌ఫుల్ పాత్ర కోసం ఆయన ప్రాచీన భారత యుద్ధ కళ కలరిపయట్టు నేర్చుకున్నారు. ఇందులో కొన్ని సన్నివేశాల్లో ఆయన రాముడిగానూ కనిపించనున్నారు. మందాకిని పాత్రలో ప్రియాంక చోప్రా, కుంభ పాత్రలో మలయాళ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ నటిస్తున్నారు. ఐమ్యాక్స్ వెర్షన్‌లోనూ రూపొందుతున్న ఈ సినిమా 2027 వేసవిలో విడుదల కానుంది. ఈ చిత్రాన్ని 120 దేశాల్లో రిలీజ్ చేయాలని రాజమౌళి ప్లాన్ చేస్తున్నారు. ఈ చిత్రం 2027 ఏప్రిల్ 9న విడుదల కానున్నట్లు రెండు రోజులుగా ప్రచారం జరుగుతోంది. దీనిపై అధికారిక సమాచారం కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు.

# రొమాంటిక్ కామెడీ జానర్‌లో నటించాలని ఉంది



నటి దీపికా పడుకొనె వెల్లడి

తనకు రొమాంటిక్ కామెడీ చిత్రాల్లో నటించాలనుందని నటి దీపికా పదుకొణె చెప్పారు. ఆమె పుట్టినరోజు సందర్భంగా కొంతమంది అభిమానులతో ముచ్చటించారు. రొమాంటిక్ కామెడీ చిత్రాల్లో నటించాలని ఉందని, కచ్చితంగా చేస్తాను. నాకు చాలా ఇష్టమైన జానర్‌లలో అదీ ఒకటి. ప్రేక్షకులు కూడా అలాంటి సినిమాలను ఇష్టపడతారు. నేను, నా టీమ్ కొన్నిరోజులుగా ఇలాంటి కథల కోసం వెతుకుతున్నాం. కానీ, ప్రస్తుతం ఈ రకమైన చిత్రాలకు మద్దతు ఇచ్చే నిర్మాతలు చాలా తక్కువ మంది ఉన్నారు. ఇవి రాసే రైటర్స్ కూడా తగ్గిపోయారని దీపిక అన్నారు. ఒకవేళ ఆ సినిమా చేస్తే.. అందులో హీరోగా ధురంధర్ (రణ్‌వీర్‌సింగ్) అయితే ఓకే అని సరదాగా బదులిచ్చారు.'ఓటీటీ వేదికగా అలాంటి చిత్రాల్లో నేను నటిస్తే మీరు బాధపడరు కదా?' అని దీపికా అభిమానులను అడిగారు. దీంతో త్వరలోనే ఈ స్టార్ హీరోయిన్ ఓటీటీ ఎంట్రీ ఇవ్వనున్నారా..? అంటూ వార్తలు మొదలయ్యాయి. చివరిగా దీపిక 'కల్కి 2898ఏడీ'లో సుమతిగా కనిపించి ఆకట్టుకున్నారు. ప్రస్తుతం షారుక్ సరసన 'కింగ్'లో నటిస్తున్నారు. అలాగే అల్లు అర్జున్ హీరోగా అట్లీ తెరకెక్కిస్తున్న ప్రాజెక్ట్‌లోనూ లీడ్ రోల్‌లో సందడి చేయనున్నారు.

# తెలుగు తెరపై సంక్రాంతి సందడి

### ఏకంగా ఐదు తెలుగు, రెండు డబ్బింగ్ సినిమాల విడుదల

### 7న మూవీ ట్రైలర్ల విడుదలకు సన్నాహాలు

సంక్రాంతి సీజన్ వచ్చిందంటే టాలీవుడ్‌లో పోటీ మామూలుగా ఉండదు. ఈసారి ఆ పోటీ మరింత హాట్‌గా మారింది. మార్కెట్ ఉన్న స్టార్ హీరోలతో పాటు పరభాషా హీరోలు కూడా రంగంలోకి దిగుతుండటంతో థియేటర్లు సందడితో నిండబోతున్నాయి. జనవరి 9 నుంచి 14 మధ్య ఐదు భారీ సినిమాలు విడుదలకు సిద్ధమవుతుండగా, వాటి ప్రమోషన్లు కూడా అదే స్థాయిలో జోరుగా సాగుతున్నాయి. విజయ్, శివకార్తికేయన్ వంటి స్టార్ హీరోల సినిమాలు పక్క భాషల్లో విడుదలవుతుండగా, తెలుగులో 'ది రాజా సాబ్', 'మన శంకర వరప్రసాద్ గారు', 'భర్త మహాశయులకు విజ్ఞప్తి', 'అనగనగా ఒక రాజు', 'నారీ నారీ నడుమ మురారి' వంటి చిత్రాలు సంక్రాంతి బరిలో నిలిచాయి. ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించేందుకు ట్రైలర్లు, సాంగ్స్, గ్రాండ్ ఈవెంట్స్‌తో మేకర్స్ గట్టి ఎ`లాన్ చేస్తున్నారు. ఈ క్రమంలో జనవరి 7వ తేదీ టాలీవుడ్ క్యాలెండర్‌లో ప్రత్యేక రోజుగా మారింది. ఒకే రోజున నాలుగు పెద్ద ఈవెంట్లు జరగనున్నాయి. ఇది ప్రస్తుతం ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. ప్రమోషన్లలో భాగంగా రెండు ట్రైలర్ లాంచ్ ఈవెంట్స్, ఒక భారీ ప్రీ రిలీజ్ ఈవెంట్, మరో ప్రమోషనల్ ఈవెంట్ ఒకే రోజున ఎ`లాన్ చేయడం ఆసక్తికరంగా మారింది. మెగాస్టార్ చిరంజీవి నటించిన 'మన శంకర వరప్రసాద్ గారు' చిత్రానికి జనవరి 7న హైదరాబాద్‌లో ఘనంగా ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించనున్నట్లు చిత్ర బృందం ప్రకటించింది. దీనికి 'మెగా విక్టరీ ప్రీ రిలీజ్ ఈవెంట్' అనే టైటిల్ పెట్టారు. వేదిక వివరాలు ఇంకా వెల్లడిరచకపోయినా, ఈ కార్యక్రమంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. అదే రోజు సాయంత్రం 4.05 గంటలకు రవితేజ హీరోగా నటించిన 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' ట్రైలర్ లాంచ్ ఈవెంట్ జరగనుంది. అలాగే జనవరి 7 సాయంత్రం 6.04 గంటలకు నవీన్ పోలిశెట్టి నటించిన 'అనగనగా ఒక రాజు' ట్రైలర్ విడుదల కార్యక్రమం ప్లాన్ చేశారు. అంతేకాదు, ప్రభాస్ నటించిన 'ది రాజా సాబ్' సినిమా నుంచి కూడా అదే రోజు మరో ప్రమోషనల్ ఈవెంట్ ఉండొచ్చన్న ప్రచారం వినిపిస్తోంది. ఇలా ఒకే రోజున, అది కూడా కేవలం రెండు గంటల వ్యవధిలో రెండు ట్రైలర్ లాంచ్‌లు జరగడం, దానికి తోడు మెగా ప్రీ రిలీజ్ ఈవెంట్ ఉండటం ఇండస్ట్రీలో చర్చకు దారి తీస్తోంది. సంక్రాంతి బాక్సాఫీస్ పోటీలో ఎవరి వ్యూహం ఫలిస్తుందో, ఏ సినిమా జనాలను ఎక్కువగా ఆకట్టుకుంటుందో చూడాలి. జనవరి 7 తర్వాత టాలీవుడ్ హీట్ మరింత పెరగడం ఖాయమనే మాట వినిపిస్తోంది.

## చిరు సినిమా టిక్కెట్ వేలం.... రూ.1.11లక్షలకు సొంతం

చిరంజీవి హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'మన శంకరవరప్రసాద్ గారు'. సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో ఆన్‌లైన్ టికెట్ బుకింగ్స్ ఓపెన్ చేయగా హాట్ కేకుల్లా అమ్ముడవుతున్నాయి. అమలాపురంలో ఈ సినిమా టికెట్‌ను ఒక అభిమాని వేలంపాటలో రూ.1.11లక్షలకు సొంతం చేసుకున్నారు.

## టాక్సిక్‌లో రుక్మిణీ వసంత్

యశ్ హీరోగా మలయాళ దర్శకురాలు గీతూమోహన్‌దాస్ 'టాక్సిక్' చిత్రాన్ని తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. 'ఏ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్' అనేది ట్యాగ్ లైన్. ప్రస్తుతం దీని షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. తాజాగా ఈ సినిమాలో రుక్మిణి వసంత్ ఉన్నట్లు టీమ్ ప్రకటించింది. ఇందులో ఆమె మెలిసా అనే పాత్రలో కనిపించనున్నారు. ఈ విషయాన్ని తెలుపుతూ ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. మోడ్రన్ డ్రెస్‌లో పబ్‌లో నడుస్తూ రుక్మిణి

# ఉర్రూతలూగించేలా ప్రభాస్ నాచే.నాచే సాంగ్

రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం ది రాజా సాబ్‌పై ప్రేక్షకుల్లో అంచనాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. దర్శకుడు మారుతి హారర్ ఫాంటసీ జానర్‌లో తెరకెక్కిస్తున్న ఈ సినిమాను సంక్రాంతి కానుకగా విడుదల చేయనుండటంతో ప్రచార కార్యక్రమాలు వేగం పెంచాయి. ఇప్పటికే విడుదలైన 'రెబల్ సాబ్', 'సహనా సహనా' పాటలు, 'రాజే యువరాజే' మ్యూజిక్ బిట్ సినిమాపై ఆసక్తిని పెంచగా, తాజాగా విడుదలైన మరో స్పెషల్ సాంగ్ చర్చనీయాంశంగా మారింది.సోమవారం ముంబైలో జరిగిన గ్రాండ్ ఈవెంట్‌లో 'నాచే నాచే' ఫుల్ వీడియో సాంగ్‌ను చిత్ర బృందం విడుదల చేసింది. ఈ పాట 1982లో మిథున్ చక్రవర్తి నటించిన డిస్కో డ్యాన్సర్ సినిమాలోని సూపర్ హిట్ నంబర్ కోయి యహాన్ నాచే'కు ఆధునిక రీమిక్స్‌గా రూపొందింది. అప్పట్లో బప్పీ లహరి అందించిన ఒరిజినల్ ట్యూన్ దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించగా, దాదాపు నాలుగు దశాబ్దాల తర్వాత అదే పాటను నేటి ట్రెండ్‌కు తగ్గట్టుగా కొత్త రూపంలో ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చారు. మ్యూజిక్ డైరెక్టర్ ఎస్. తమన్ ఈ పాటకు ఎనర్జిటిక్ బీట్ ఇచ్చారు. నకాష్ అజీజ్, బృందా కలిసి ఈ పాటను ఆలపించారు. 'నాచే నాచే' పాటలో ప్రభాస్ తన స్టైలిష్ స్వాగ్‌తో పాటు డ్యాన్స్‌లోనూ కొత్త కోణాన్ని చూపించారు. నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ధి కుమార్ ముగ్గురూ గ్లామర్‌తో పాటు స్టెప్పుల విషయంలోనూ పోటీపడుతూ కనిపించారు. ప్రభాస్‌కు జోడీగా ముగ్గురు హీరోయిన్లు కనిపించడం ఈ పాటకు ప్రత్యేక ఆకర్షణగా మారింది. గ్రీస్‌లోని అందమైన లొకేషన్లలో భారీ స్థాయిలో షూట్ చేయడంతో పాట విజువల్స్ గ్రాండ్‌గా కనిపిస్తున్నాయి. కొత్త తరహా కాస్ట్యూమ్స్, స్టైలింగ్ కూడా అభిమానులను ఆకట్టుకుంటున్నాయి.ఈ పాటను హిందీ, తమిళ్ భాషల్లో విడుదల చేయగా, తెలుగు వెర్షన్‌ను ప్రత్యేకంగా రిలీజ్ చేయడం లేదని చిత్ర బృందం స్పష్టం చేసింది.

# ది రాజాసాబ్ సినిమా రన్‌టైమ్ 3గంటలైనే

### సినిమా టిక్కెట్ల ధరల పెంపునకు దరఖాస్తు

మూడు గంటల రన్‌టైమ్. ప్రస్తుతం పాన్ ఇండియా కథలన్నీ కాస్త అటూ ఇటూగా ఇదే నిడివితో వస్తున్నాయి. ఈ విషయంలో అగ్ర కథానాయకుడు ప్రభాస్ ఓ అడుగు ముందున్నారు. 'బాహుబలి' తర్వాత ఆయన చేసిన సినిమాలన్నీ ఇలాగే అలరించాయి. ఇప్పుడు మారుతి దర్శకత్వంలో ఆయన నటించిన హారర్ ఫాంటసీ థ్రిల్లర్ 'ది రాజాసాబ్' కూడా అదే బాటలో పయనిస్తోంది. సంక్రాంతి కానుకగా జనవరి 9నఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇటీవల సెన్సార్ పూర్తి చేసుకున్న ఈ మూవీ రన్‌టైమ్ బయటకు వచ్చింది. 3 గంటలా 9 నిమిషాలతో ప్రేక్షకులను సరికొత్త ప్రపంచంలో 'ది రాజాసాబ్' అలరించనుంది. సినిమాలో తల నరికే సన్నివేశానికి మాత్రం సెన్సార్ కట్ చెప్పింది. జనవరి 9న ఈ చిత్రం విడుదల కానుండగా, ఒకరోజు ముందుగానే అంటే జనవరి 8న రాత్రి స్పెషల్ ప్రీమియర్‌లను ఏర్పాటు చేసేందుకు చిత్ర బృందం సన్నాహాలు చేస్తోంది. ఇప్పటికే ఇందుకు సంబంధించిన అనుమతుల కోసం రెండు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలకు దరఖాస్తు చేసుకుంది. తెలంగాణలో ఉదయం 4గంటల షోకు కూడా అనుమతి ఇవ్వాలని కోరింది. స్పెషల్ ప్రీమియర్ టికెట్ ధరను సింగిల్ స్క్రీన్‌లో రూ.800, మల్టీప్లెక్స్‌లలో రూ.1000 పెంచుకునేలా అనుమతి ఇవ్వాలని కోరింది. జనవరి 9న నుంచి 11 వరకూ సింగిల్ స్క్రీన్‌లో రూ.105 12 నుంచి 18వ తేదీ వరకూ రూ.62 మల్టీప్లెక్స్‌లో వరుస తేదీల్లో రూ.132, రూ.89 పెంచుకునేలా అనుమతి ఇవ్వాలని కోరింది. త్వరలోనే దీనిపై సినిమాటోగ్రఫీశాఖ అధికారులు నిర్ణయం తీసుకోనున్నారు. ఇందుకు సంబంధించిన ప్రకటన రాగానే బుకింగ్స్ ఓపెన్ అయ్యే అవకాశం ఉంది. ప్రభాస్ సరసన ముగ్గురు కథానాయికలు మాళవిక మోహనన్, రిద్ధికుమార్, నిధి అగర్వాల్ నటిస్తుండగా, సంజయ్‌దత్ ప్రతినాయకుడి పాత్ర పోషిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై విశ్వప్రసాద్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. తమన్ సంగీతం అందించిన పాటలు ఇప్పటికే యువతను ఆకట్టుకుంటున్నాయి.

